3rd ANNIVERSARY CELEBRATIONS
సూర్య
జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు

# సూర్య

జాతీయ తెలుగు దినపత్రిక
తెలుగు



ఫ్యాటీ లివర్‌తో మధుమేహం, గుండె జబ్బులు

CIRCLEATED IN KURNOOL HYDERABAD AMARAVATHI, TIRUPATI, SPSR NELLORE PRAKASHAM, YSR KADAPA, PRAKASAM,ANANTAPUR ,VIJAYAWADAGUNTUR ,VISAKHAPATNAM,EASTGODAVARI, | ఎడిటర్ : యన్.మహేశ్వరరెడ్డి | శనివారం 11 జనవరి, 2025 | సంపుటి : 03 / సంచిక : 344/ పేజీలు : 8 / వెల : రూ.5/-



### జేఈఈ అడ్వాన్స్‌డ్

# మూడోసారి 'నో'..!

## వాళ్లకు మాత్రమే ఈసారి ఛాన్స్: సుప్రీంకోర్టు

ఐఐటీల్లో బీటెక్, బీఆర్క్ సీట్ల భర్తీకి నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్-2025 పరీక్ష మూడు సార్లు రాసుకోవచ్చని చెప్పి ఆ తర్వాత రెండుసార్లుకే పరిమితం చేయడంపై పలువురు విద్యార్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.

2

# తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలు..!

## అభ్యర్థులను ప్రకటించిన భాజపా

**హైదరాబాద్:** తెలంగాణలో త్వరలో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అభ్యర్థులను భాజపా ప్రకటించింది. రెండు ఉపాధ్యాయ, ఒక పట్టభద్ర ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థులను పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి శుక్రవారం ప్రకటించారు. నల్గొండ-వరంగల్-ఖమ్మం






### రాజకీయాల్లోకి రావాలంటే బాగా

# డబ్బు ఉండాలా?

## చిన్ననాటి కథ చెప్పిన మోదీ

రాజకీయాల్లో రావాలంటే బాగా డబ్బు ఉండాలా? అని అడిగిన ప్రశ్నకు మోదీ ఆసక్తికర సమాధానమిచ్చారు. ఈ సందర్భంగా తన చిన్నతనంలో కళ్లారా చూసిన కథ చెప్పారు.

పాలనా వ్యవహారాల్లో నిత్యం తలమునకలై ఉండే ప్రధాన మంత్రి నరేంద్రమోదీ తొలిసారి ఓ పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్నారు. ప్రముఖ వ్యాపారవేత్త, జిరోదా సహ వ్యవస్థాపకుడు నిఖిల్ కామత్ నిర్వహిస్తున్న పాడ్‌కాస్ట్‌లో అతిథిగా విచ్చేశారు. ఈ ఇంటర్వ్యూకు సంబంధించిన పూర్తి వీడియోను తాజాగా విడుదల చేశారు. ఇందులో నిఖిల్ అడిగిన ప్రశ్నలకు ప్రధాని సమాధానం చెబుతూ పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. రాజకీయాల్లోకి రావాలంటే భారీగా డబ్బులు అవసరమా? అని అడగ్గా.. మోదీ తాను చిన్నతనంలో స్వయంగా చూసి తెలుసుకున్న ఓ విషయాన్ని చెప్పారు. "రాజకీయాల్లోకి వస్తారా అని యువతను అడిగితే అందుకు చాలా డబ్బులు ఉండాలి అని అంటున్నారు. సాధారణంగా ఇండస్ట్రీలో మేం స్టార్టప్ పెట్టాలంటే మా స్నేహితులనో, కుటుంబసభ్యులనో డబ్బులు అడుగుతాం. మరి రాజకీయాల్లో ఎలా?" అని నిఖిల్ కామత్ ప్రధాని ని అడిగారు. ప్రధాని

..2వ పేజీలో

### 'బ్రాండ్ ఆంధ్రప్రదేశ్' ఇప్పుడిప్పుడే..

# ముందుకెళ్తోంది..!!

- పడకేసిన నిర్మాణ రంగాన్ని మళ్లీ పైకి తీసుకొస్తాం
- కొత్త ఏడాది నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందాలి
- గత ప్రభుత్వ హయాంలో ఈ రంగం అధ్వానంగా మారింది
- ప్రజలు మమ్మల్ని నమ్మి 93శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం కట్టబెట్టారు
- అధికారంలోకి రాగానే రాష్ట్ర పునర్ నిర్మాణం ప్రారంభించాం..
- ప్రధాని మోదీ విశాఖకు వచ్చి రూ.2లక్షల కోట్ల అభివృద్ధి
- పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు
- నిర్మాణ రంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాం
- ఈ రంగంపై 34లక్షల మంది ఆధారపడి ఉన్నారు
- ఉచిత ఇసుక విధానం తెచ్చి నిర్మాణ రంగానికి ఊతమిచ్చాం
- నరెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థలు కలిసి ముందుకు రావాలి
- రియల్ ఎస్టేట్ సమస్యల పరిష్కారానికి ముందుంటాం
- వైకాపా పాలనలో అన్నింటికంటే ఎక్కువగా నిర్మాణ రంగం దెబ్బతింది
- అధికారంలోకి రాగానే ఈ రంగానికి ప్రాధాన్యత ఇచ్చాం
- ఎప్పుడూ చూడనివిధంగా భూ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నాయి
- భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం..
- స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ సాధన కోసం కృషి చేస్తున్నాం
- మేం వచ్చాక రూ.4లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశాం
- ఐదేళ్లలో 20లక్షల మందికి ఉపాధి కల్పించాలనేదే మా లక్ష్యం
- ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు

## గత పాలకులు అన్ని రంగాలనూ పతనావస్థకు తీసుకొచ్చారు..

## రాష్ట్రాన్ని సమస్యల వలయంగా మార్చేశారు..

**గుంటూరు:** గత పాలకులు అన్ని రంగాలనూ పతనావస్థకు తీసుకొచ్చారని.. రాష్ట్రాన్ని సమస్యల వల




యంగా మార్చేశారని ఏపీ సీఎం చంద్రబాబు విమర్శించారు. పడకేసిన నిర్మాణ రంగాన్ని మళ్లీ పైకి తీసుకొస్తామన్నారు. గుంటూరులోని చేబ్రోలు హనుమయ్య మైదానంలో నరెడ్కో ప్రాపర్టీ షోను సీఎం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. "కొత్త ఏడాది నిర్మాణ రంగం వేగంగా అభివృద్ధి చెందాలని కోరుకుంటున్నా. గత ప్రభుత్వ హయాంలో ఈ రంగం అధ్వానంగా మారింది. ప్రజలు మమ్మల్ని నమ్మి 93శాతం స్ట్రైక్ రేట్‌తో విజయం కట్టబెట్టారు. అధికారంలోకి రాగానే రాష్ట్ర పునర్ నిర్మాణం ప్రారంభించాం. ప్రధాని మోదీ విశాఖకు వచ్చి రూ.2 లక్షల కోట్ల అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. బ్రాండ్ ఆంధ్రప్రదేశ్ ఇప్పుడిప్పుడే ముందుకెళ్తోంది. నిర్మాణ రంగం అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాం. ఈ రంగంపై 34లక్షల మంది ఆధారపడి ఉన్నారు. ఉచిత ఇసుక విధానం తెచ్చి నిర్మాణ రంగానికి ఊతమిచ్చాం. నరెడ్కో, క్రెడాయ్ వంటి సంస్థలు కలిసి ముందుకు రావాలి. రియల్ ఎస్టేట్ సమస్యల పరిష్కారానికి ముందుంటాం. వైకాపా పాలనలో అన్నింటికంటే ఎక్కువగా నిర్మాణ రంగం దెబ్బతింది. అధికారంలోకి రాగానే ఈ రంగానికి ప్రాధాన్యత ఇచ్చాం. ఎప్పుడూ చూడనివిధంగా భూ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నాయి. వైకాపా ప్రభుత్వం చేసిన అక్రమాలే దీనికి ముఖ్య కారణం. భూ కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకుంటాం. గత ప్రభుత్వ నిర్వాకంతో టీడీఆర్ బాండ్లు తీసుకుని కొంతమంది నష్టపోయారు. స్వర్ణాంధ్ర విజన్ డాక్యుమెంట్ సాధన కోసం కృషి చేస్తున్నాం. మేం వచ్చాక రూ.4లక్షల కోట్ల పెట్టుబడులకు సంతకాలు చేశాం. ఐదేళ్లలో 20లక్షల మందికి ఉపాధి కల్పించాలనేదే మా లక్ష్యం" అని చంద్రబాబు అన్నారు.

### అందుకే మనస్ఫూర్తిగా...

# క్షమాపణ కోరా..!

## ఆవు బాగుంటే రైతు బాగుంటాడని.. రైతు బాగుంటే దేశం బాగుంటుంది

## గత ఐదేళ్ల వైకాపా పాలనలో 268 గోకులం షెడ్లు నిర్మిస్తే..
## ఆరు నెలల్లో తాము 12,500 నిర్మించాం...

- గోకులాల ద్వారా చిన్న, కౌలు రైతులు, ఇతర వర్గాలు బాగుపడతాయి
- భవిష్యత్తులో 20వేల గోకులాలు ఏర్పాటు చేస్తాం..
- గత ప్రభుత్వం పాడి పరిశ్రమను నిర్వీర్యం చేసింది..స్కామ్‌ల్లో రికార్డు సృష్టించింది..
- సకాలంలో జీతాలు, పింఛన్లు పంపిణీ చేస్తున్నాం..శ్రమ ఉన్న చోటే పెట్టుబడులు వస్తాయి
- రైతుల ఆదాయం రెట్టింపయ్యేలా ఆలోచనలు చేస్తున్నాం..
- ఎన్డీయే, చంద్రబాబు నాయకత్వాన్ని నమ్మి మీరంతా ఓట్లు వేశారు
- తప్పు జరిగితే అది మా అందరి సమష్టి బాధ్యత..
- ఎక్కడ ఎలా స్పందించాలో అభిమానులకు తెలియాలి
- ప్రమాద సమయాల్లో కేరింతలు అనవసరం. కేరింతలు.. అరుపులు కాదు..
- తితిదే ఛైర్మన్, సభ్యులు క్షమాపణ చెప్పాలి..నాకు అధికారం అలంకారం కాదు.. బాధ్యత
- విప్లవకారుడు రాజకీయ నాయకుడైతే ఇలాగే ఉంటుంది... ఏపీ డిప్యూటీ సీఎం

2లో




**పిఠాపురం:** ఆవు బాగుంటే రైతు బాగుంటాడని.. రైతు బాగుంటే దేశం బాగుంటుందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. గత ఐదేళ్ల వైకాపా పాలనలో 268 గోకులం షెడ్లు నిర్మిస్తే.. ఆరు నెలల్లో తాము



12,500 నిర్మించామని చెప్పారు. కాకినాడ జిల్లా పిఠాపురం మండలం కుమారపురంలో గోకులం షెడ్లను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా

### ఇతర దేశాల్లోని నగరాలకు పోటీనిచ్చేలా

# ఫ్యూచర్ సిటీ..!!

## రాష్ట్రాన్ని రైజింగ్ తెలంగాణగా అభివృద్ధి చేయడమే తన కల

- హైటెక్ సిటీలోని సీఐఐ గ్రీన్ బిజినెస్ సెంటర్‌లో సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశం
- హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీ.. ఫ్యూచర్ సిటీని నిర్మించాలని నిర్ణయించుకున్నాం
- ఇతర దేశాల్లోని నగరాలతో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుంది
- హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాం
- "3,200 ఈవీ బస్సులను ఆర్టీసీలోకి తీసుకువస్తున్నాం
- ఎలక్ట్రిక్ వాహనాలకు రిజిస్ట్రేషన్, రోడ్డు పన్నును తొలగించాం
- ప్రకృతి విపత్తులను ఎదుర్కోవడానికి హైదరాబాద్ సిద్ధమవుతోంది
- వరదలు లేని నగరంగా తీర్చిదిద్దాలనుకుంటున్నాం
- ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్‌ను అనుసంధానించే రేడియల్ రోడ్లు నిర్మించబోతున్నాం
- ఉద్యోగాల కల్పనపై ప్రధానంగా దృష్టి సారించాం. రాష్ట్రానికి తీరప్రాంతం లేదు..
- పెట్టుబడులు పెట్టేందుకు ప్రభుత్వంతో కంపెనీలు కలిస్తే అద్భుతాలు సృష్టించవచ్చు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

2లో

**హైదరాబాద్:** రాష్ట్రాన్ని రైజింగ్ తెలంగాణగా అభివృద్ధి చేయడమే తన కల అని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారు. హైటెక్ సిటీలోని సీఐఐ గ్రీన్ బిజినెస్ సెంటర్‌లో సీఐఐ జాతీయ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించి మాట్లాడారు. హైదరాబాద్‌లో ఫోర్త్ సిటీ.. ఫ్యూచర్ సిటీని నిర్మించాలని నిర్ణయించుకున్నామన్నారు. ఇతర దేశాల్లోని నగరాలతో ఫ్యూచర్ సిటీ పోటీ పడుతుందని



# ఫ్యాటీ లివర్‌తో మధుమేహం, గుండె జబ్బులు

## ప్రఖ్యాత హెపటాలజిస్ట్ ప్రొఫెసర్ శివకుమార్ సరిన్

**మధుమేహం, గుండె జబ్బులకు కాలేయ కొవ్వు(ఫ్యాటీ లివర్) సమస్య ఒక కారణమని ప్రఖ్యాత జీర్ణకోశ, కాలేయ వ్యాధి నిపుణులు(హెపటాలజిస్ట్), ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లివర్ అండ్ బిలియరీ సైన్సెస్(ఐఎల్‌బీఎస్) డైరెక్టర్ ప్రొఫెసర్ శివకుమార్ సరిన్ అన్నారు.**



‘ఓన్ యువర్ బాడీ’ పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ జీవీ రావు, బీవీఆర్ మోహన్‌రెడ్డి, డాక్టర్ నాగేశ్వరరెడ్డి, రచయిత డాక్టర్ శివకుమార్ సరిన్

**హైదరాబాద్:** మధుమేహం, గుండె జబ్బులకు కాలేయ కొవ్వు(ఫ్యాటీ లివర్) సమస్య ఒక కారణమని ప్రఖ్యాత జీర్ణకోశ, కాలేయ వ్యాధి నిపుణులు(హెపటాలజిస్ట్), ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ లివర్ అండ్ బిలియరీ సైన్సెస్(ఐఎల్‌బీఎస్) డైరెక్టర్ ప్రొఫెసర్ శివకుమార్ సరిన్ అన్నారు. జనాభాలో 30 శాతం మంది ఫ్యాటీ లివర్ సమస్యను ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీన్ని నియంత్రించడం ద్వారా మధుమేహం, గుండె వ్యాధులకు దూరంగా ఉండవచ్చనన్నారు. ఫ్యాటీ లివర్ సమస్య దీర్ఘకాలంలో కాలేయ సిరోసిస్‌కు, వైఫల్యానికి దారితీస్తుందన్నారు. మెడ వెనుక నల్లని గీత మాదిరిగా ఏర్పడితే.. ఇన్సులిన్ నిరోధకతకు సూచిక అని, మున్ముందు మధుమేహం, గుండె వ్యాధులు రావడానికి దాన్ని గుర్తుగా భావించాలని సూచించారు. సరిన్ రాసిన ‘ఓన్ యువర్ బాడీ’ పుస్తకాన్ని గచ్చిబౌలిలోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ(ఏఐజీ)లో గురువారం ఆవిష్కరించారు. ఏఐజీ ఛైర్మన్ డాక్టర్ డి.నాగేశ్వరరెడ్డి, సైయెంట్ సంస్థ వ్యవస్థాపకులు, ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ డాక్టర్ బీవీఆర్ మోహన్‌రెడ్డి, సర్జికల్ గ్యాస్ట్రో ఎంటరాలజిస్టు డాక్టర్ జీవీ రావు పాల్గొన్నారు. అనంతరం ‘ఓన్ యువర్ బాడీ’ పుస్తకంపై రచయిత డాక్టర్ సరిన్, డాక్టర్ నాగేశ్వరరెడ్డి చర్చించారు. సమతుల ఆహారం తీసుకోవడం, నిత్యం గంటపాటు చమట పట్టేలా వ్యాయామం చేయడం, మద్యపానం, ధూమపానానికి దూరంగా ఉండటం వల్ల కాలేయ కొవ్వు సమస్య ఉత్పన్నం కాదని డాక్టర్ సరిన్ అన్నారు. ఊబకాయం, మధుమేహం, అధిక రక్తపోటు, ఇతర జన్యు సంబంధ వ్యాధులుంటే.. ఆరోగ్యవంతమైన జీవనశైలిని అలవాటు చేసుకున్న తర్వాతే పిల్లలను కనే విషయంపై ఆలోచించాలన్నారు. ప్రతి ఆదివారం సినిమాలు, షికార్లు, ఫ్యామిలీ హెల్త్ ప్రోగ్రాం నిర్వహించుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన అలవాట్లపై చర్చించుకొని కుటుంబ సభ్యులకు స్కోరింగ్ ఇవ్వాలన్నారు. అధిక స్కోరింగ్ సాధించిన పిల్లలను అభినందించాలన్నారు. ఏఐజీ ఛైర్మన్ డాక్టర్ నాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ.. ఫ్యాటీ లివర్ సమస్యపై ఏఐజీ ఆధ్వర్యంలో పరిశోధనలు చేస్తున్నట్లు తెలిపారు. పాఠశాలల వద్ద ప్యాకెట్, జంక్ ఫుడ్స్ విక్రయించకుండా నిషేధం విధించాలన్నారు. డాక్టర్ బీవీఆర్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ శరీర ఆరోగ్యానికి తామే బాధ్యులమని గుర్తించాలన్నారు.

### ఇతర దేశాల్లోని నగరాలకు పోటీనిచ్చేలా

# ఫ్యూచర్ సిటీ..!!

**(మొదటిపేజి తరువాయి)** చెప్పారు. హైదరాబాద్‌ను కాలుష్య రహితంగా చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు పేర్కొన్నారు. “3,200 ఈవీ బస్సులను ఆర్టీసీలోకి తీసుకువస్తున్నాం. ఎలక్ట్రిక్ వాహనాలకు రిజిస్ట్రేషన్, రోడ్డు పన్నును తొలగించాం. ప్రకృతి విపత్తులను ఎదుర్కోవడానికి హైదరాబాద్ సిద్ధమవుతోంది. వరదలు లేని నగరంగా తీర్చిదిద్దాలనుకుంటున్నాం. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్‌ను అనుసంధానించే రేడియల్ రోడ్లు నిర్మించబోతున్నాం. ఓఆర్ఆర్, ఆర్ఆర్ఆర్ మధ్య ప్రాంతం తయారీ రంగానికి కేంద్రంగా ఉండబోతుంది. నైపుణ్యాలు, ఉద్యోగాల కల్పనపై ప్రధానంగా దృష్టి సారించాం. రాష్ట్రానికి తీరప్రాంతం లేదు.. అందుకే డ్రైపోర్టు ఏర్పాటు చేయనున్నాం. పెట్టుబడులు పెట్టేందుకు ప్రభుత్వంతో కంపెనీలు కలిసి వస్తే అద్భుతాలు సృష్టించవచ్చు” అని రేవంత్‌రెడ్డి తెలిపారు.

### రాజకీయాల్లోకి రావాలంటే...

# బాగా డబ్బు ఉండాలా?

**(మొదటిపేజి తరువాయి)** బదులిస్తూ.. “మా ఊర్లో ఓ డాక్టర్ ఉండేవారు. ఆయన మంచి కంటి వైద్య నిపుణుడు. తన దగ్గరకు వచ్చే వారిని ఎంతో ప్రేమగా, జాగ్రత్తగా చూసుకునేవారు. మంచి వక్త కూడా. ఓసారి ఆయన ఎన్నికల్లో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయాలనుకున్నారు. అప్పుడు నేను బాలసేనలో పనిచేస్తున్నా. ఆ వైద్యుడి వద్ద డబ్బులు లేకపోవడంతో తనకు తెలిసిన వారందరి దగ్గరకు వెళ్లి రూపాయి రూపాయి విరాళం తీసుకున్నారు. ఆ డబ్బుతో ఎన్నికల్లో పోటీ చేశారు. కేవలం రూ.250 మాత్రమే ఖర్చు చేశారు. అయినప్పటికీ ఎన్నికల్లో విజయం సాధించారు” అని మోదీ నాటి సంఘటనను వివరించారు. “ఈ సమాజం వాస్తవాలను అంగీకరించదు అనేది నిజం కాదు. మనకు ఓపిక, అంకితభావం ఉండాలి. ఓట్ల కోసం ఏదైనా చేస్తామనుకునే కాంట్రాక్ట్ విధానాన్ని వదులుకోవాలి. అలాంటి వైఖరితో మీరు విజయం సాధించలేరు. ఈ ప్రజాస్వామ్య సమాజంలో ఓటరు కూడా ఓ రాజకీయ నాయకుడే. ఓటు వేసేటప్పుడు వారు ఎంతో ఆలోచించి నిర్ణయం తీసుకుంటారు” అని మోదీ వ్యాఖ్యానించారు.

# తెలంగాణలో ఎమ్మెల్సీ ఎన్నికలు..!




**(మొదటిపేజి తరువాయి)** ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థిగా పులి సరోత్తమ్‌రెడ్డి వరంగల్), కరీంనగర్–నిజామాబాద్–ఆదిలాబాద్–మెదక్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానానికి అభ్యర్థిగా మల్కా కొమరయ్య (పెద్దపల్లి), కరీంనగర్– నిజామాబాద్–ఆదిలాబాద్–మెదక్ పట్టభద్ర ఎమ్మెల్సీ అభ్యర్థిగా సి.అంజిరెడ్డి(సంగారెడ్డి)ని ఎంపిక చేసినట్టు కిషన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

# జేఈఈ అడ్వాన్స్‌డ్ మూడోసారి ‘నో’..

## వాళ్లకు మాత్రమే ఈసారి ఛాన్స్: సుప్రీంకోర్టు

**ఐఐటీల్లో బీటెక్, బీఆర్క్ సీట్ల భర్తీకి నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్–2025 పరీక్ష మూడు సార్లు రాసుకోవచ్చని చెప్పి ఆ తర్వాత రెండుసార్లుకే పరిమితం చేయడంపై పలువురు విద్యార్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు.**



ఐఐటీల్లో బీటెక్, బీఆర్క్ సీట్ల భర్తీకి నిర్వహించే జేఈఈ అడ్వాన్స్‌డ్–2025 మూడుసార్లు రాసుకోవచ్చని ప్రకటించి.. ఆ తర్వాత రెండుసార్లకే పరిమితం చేయడంపై పలువురు విద్యార్థులు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ వ్యవహారంపై శుక్రవారం విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం జేఈఈ అడ్వాన్స్‌డ్ పరీక్షను రెండుసార్లు రాసేలా జేఏబీ తీసుకున్న నిర్ణయంలో జోక్యం చేసుకోలేమని పేర్కొంది. అలాగే, ఐఐటీ కాన్పూర్ ప్రకటన నేపథ్యంలో 2024 నవంబర్ 5–18 తేదీల మధ్య కాలంలో తమ కోర్సుల నుంచి డ్రాప్ అవుట్ అయిన విద్యార్థులకు ఉపశమనం కలిగించింది. జేఈఈ అడ్వాన్స్‌డ్ 2025 పరీక్షకు వారు రిజిస్టర్ చేసుకొనేందుకు అవకాశం కల్పించింది. జేఈఈ అడ్వాన్స్‌డ్‌ను మూడుసార్లు రాసే అవకాశం కల్పిస్తున్నట్లు నవంబర్ 5న ఐఐటీ కాన్పూర్ నిర్ణయించింది. ఆ తర్వాత 18వ తేదీన జాయింట్ అడ్మిషన్ బోర్డు (జేఏబీ) యూటర్న్ తీసుకోవడంతో పలువురు అభ్యర్థులు నిరసన వ్యక్తం చేశారు. విద్యార్థుల అర్హత ప్రమాణాల్లో చేసిన ఆకస్మిక మార్పులు పిటిషనర్లతో పాటు ఇలాంటి వేలాది మంది విద్యార్థులు ఐఐటీల్లో ప్రవేశించేందుకు విలువైన అవకాశాన్ని ప్రభావితం చేస్తాయని సుప్రీంకోర్టులో దాఖలు చేసిన పిటిషన్‌లో పేర్కొన్నారు. ఈ నిర్ణయం సహజ న్యాయ సూత్రాలకు విరుద్ధమని తెలిపారు. ఐఐటీల్లో అండర్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో ప్రవేశానికి 2013 నుంచి జేఈఈ అడ్వాన్స్‌డ్ పేరిట పరీక్ష నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. దానికి ఇంటర్ పాసైన సంవత్సరంతో పాటు ఆ తర్వాత ఏడాది.. అంటే వరుసగా రెండుసార్లు మాత్రమే హాజరు కావొచ్చు. దాన్ని మూడుసార్లకు పెంచుతూ జేఈఈ అడ్వాన్స్‌డ్ నిర్వహణ బాధ్యత తీసుకున్న ఐఐటీ కాన్పుర్ గతేడాది నవంబర్ 5వ తేదీన ప్రకటించింది. పట్టుమని 15 రోజులు కాకముందే ఆ నిర్ణయాన్ని ఉపసంహరించుకుంది. దీంతో గతంలో మాదిరిగానే రెండుసార్లు మాత్రమే ఈ పరీక్ష రాసుకోవచ్చు. వచ్చే మే నెలలో జరిగే అడ్వాన్స్‌డ్ పరీక్షకు 2024 మార్చి, 2025 మార్చిలో జరిగే ఇంటర్ లేదా తత్సమానమైన పరీక్షల్లో పాసైనవారు మాత్రమే అర్హులు. అంతకంటే ముందు ఉత్తీర్ణులైనవారికి అవకాశం ఉండదు.

### భాజపా మాజీ ఎమ్మెల్యే ఇంట్లో ఐటీ సోదాలు.. మొసళ్లను చూసి షాక్

మధ్యప్రదేశ్‌లో ఓ అనూహ్య ఘటన వెలుగుచూసింది. భాజపా మాజీ ఎమ్మెల్యే ఇంట్లో ఐటీ సోదాలు నిర్వహిస్తున్న అధికారులకు మూడు మొసళ్లు కనిపించాయి. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. భాజపా మాజీ ఎమ్మెల్యే హర్వాన్ష్ సింగ్ రాథోడ్ పన్ను ఎగవేతకు పాల్పడినట్లు ఆరోపణలొచ్చాయి. దీంతో ఐటీ అధికారులు ఆయన ఇంట్లో సోదాలు నిర్వహించారు. ఆ సమయంలో రాథోడ్ ఇంట్లోని చెరువులో మూడు మొసళ్లు కనిపించాయి. దీంతో వెంటనే అటవీశాఖ అధికారులకు సమాచారమిచ్చారు. ఇదిలాఉండగా.. రాథోడ్‌తో పాటు మాజీ కౌన్సిలర్ రాజేశ్ కేశర్వాణి ఇంట్లోనూ సోదాలు నిర్వహిస్తున్నారు. రాథోడ్ రూ.155 కోట్ల పన్ను ఎగవేతకు పాల్పడినట్లు అధికారులు గుర్తించారు. ఆయన ఇంట్లో రూ.3 కోట్ల నగదుతో పాటు కోట్లు విలువ చేసే బంగారం, వెండి ఆభరణాలను కనుగొన్నట్లు అధికారులు తెలిపారు. కేశర్వాణి రూ.140 కోట్ల పన్ను ఎగవేతకు పాల్పడిన పత్రాలను అధికారులు రాథోడ్ ఇంట్లో గుర్తించారు. ఓ వ్యాపారంలో వీరిరువురూ భాగస్వాములని తేలింది. భాజపా సీనియర్ నాయకుడు రాథోడ్ 2013 అసెంబ్లీ ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలుపొందారు. ఆయన తండ్రి హర్నామ్ సింగ్ రాథోడ్ మధ్యప్రదేశ్ మంత్రిగా పనిచేశారు.

# అందుకే మనస్ఫూర్తిగా క్షమాపణ కోరా..!

**(మొదటిపేజి తరువాయి)** నిర్వహించిన కార్యక్రమంలో పవన్ మాట్లాడారు. “గోకులాల ద్వారా చిన్న, కౌలు రైతులు, ఇతర వర్గాలు బాగుపడతాయి. భవిష్యత్తులో 20వేల గోకులాలు ఏర్పాటు చేస్తాం. గత ప్రభుత్వం పాడి పరిశ్రమను నిర్వీర్యం చేసింది. స్కామ్‌ల్లో రికార్డు సృష్టించింది. మా ప్రభుత్వం పల్లె పండుగ, గోకులాలతో అభివృద్ధి కార్యక్రమాలు చేసింది. సకాలంలో జీతాలు, పింఛన్లు పంపిణీ చేస్తున్నాం. శ్రమ ఉన్న చోటే పెట్టుబడులు వస్తాయి. రైతుల ఆదాయం రెట్టింపయ్యేలా ఆలోచనలు చేస్తున్నాం. ఎన్డీయే, చంద్రబాబు నాయకత్వాన్ని నమ్మి మీరంతా ఓట్లు వేశారు. ఎక్కడ తప్పు జరిగినా స్పందించే గుణం ఉండాలి. తప్పు జరిగితే అది మా అందరి సమష్టి బాధ్యత. అందుకే తిరుపతి తొక్కిసలాట ఘటనపై స్పందించాను... మనస్ఫూర్తిగా క్షమాపణ కోరా.

**ఎలా స్పందించాలో తెలియాలి..** ఎక్కడ ఎలా స్పందించాలో అభిమానులకు తెలియాలి. ప్రమాద సమయాల్లో కేరింతలు అనవసరం. కేరింతలు.. అరుపులు కాదు.. పోలీసులకు సహకరించాలి. తిరుపతి ఘటన చూశాం.. ఎవరి బాధ్యత వాళ్లు సరిగా చేస్తే సరిపోయేది. కొంతమంది చేసిన తప్పునకు జిల్లా పోలీసు యంత్రాంగం మొత్తం ఫలితం అనుభవించాల్సి ఉంటుంది. ఉద్యోగి, అధికారి.. ఎవరైనా వారి బాధ్యతలు సరిగా నిర్వర్తించాలి. గత ప్రభుత్వంలో అలవాటుపడి కొంతమంది పనిచేయడం మానేశారు. న్యాయం అందరికీ



జరిగేలా చూడటం ముఖ్యం. తప్పు చేస్తే నన్ను కూడా శిక్షించాలని అసెంబ్లీలో చెప్పా. రాజ్యాంగం ఇచ్చిన విధులను సంపూర్ణంగా పరిరక్షించాలని మనస్ఫూర్తిగా అధికారులను కోరుతున్నా. చాలా పెద్ద మనసుతో.. గొడ్డు చాకిరీ చేయడానికి వచ్చా.

**తితిదే ఛైర్మన్, సభ్యులు క్షమాపణ చెప్పాలి..** నాకు అధికారం అలంకారం కాదు.. బాధ్యత. ఎవరైనా ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తే తొక్కి నార తీస్తా. చేయని తప్పునకు జపాన్ ప్రధాని క్షమాపణ చెప్పారు. తిరుమల తిరుపతి దేవస్థానం (తితిదే) ఛైర్మన్, సభ్యులు ప్రెస్‌మీట్ పెట్టి క్షమాపణలు చెప్పాలి. నేను క్షమాపణ చెప్పినప్పుడు.. మీరు చెప్పడానికి ఏంటి నామోషీ?మీ తప్పు లేదంటే ఎలా?నేను మాత్రం దోషిగా నిలబడాలా? వీఐపీ ట్రీట్‌మెంట్ తగ్గి.. కామన్ మ్యాన్ ట్రీట్‌మెంట్ పెరగాలి.

**విప్లవకారుడు రాజకీయ నాయకుడైతే ఇలాగే ఉంటుంది...** నాతో సహా అందరికీ 6 నెలల పాలన పూర్తయింది. మీరు నన్ను నమ్మి గెలిపించారు.. నిలబెట్టి పనిచేయిస్తాను. ఒళ్లు వంచి పని చేసిన తర్వాతే ఓట్లు అడుగుతాను. 15 ఏళ్లకు తక్కువ కాకుండా కూటమి ఉండాలని కోరుకుంటున్నా. అధికార యంత్రాంగం సహకారం కావాలి. పిఠాపురం నుంచి జిల్లాల పర్యటన మొదలుపెడుతా. బాధ్యతగా ఉంటాను.. నాయకులను కలుపుకొని వెళ్తాను. విప్లవకారుడు రాజకీయ నాయకుడైతే ఇలాగే ఉంటుంది. నాకు డబ్బు, పేరు మీద ఇష్టం లేదు. బాధ్యత మాత్రమే ఉంది. నాకు దేవుడు అవసరమైనంత డబ్బు, పేరు ఇచ్చాడు. ప్రజలు ఆనందంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నా” అని పవన్ అన్నారు.

# వైరస్‌తోనూ మరణమృదంగం తప్పదా?

### ప్రపంచం ఎదుట మరో పెనుముప్పు..

**నాలుగేళ్ల క్రితం చైనా నుంచి వ్యాప్తి చెందిన కోవిడ్ మహమ్మారి కనీవినెరుగని రీతిలో మారణహోమం సృష్టించింది. కోట్లాది మంది ప్రాణాలు గాల్లో కలిసిపోయాయి. దీని నుంచి పూర్తిగా కోలుకోకముందే ఇప్పుడే మళ్లీ అదే చైనా నుంచి మరో వైరస్ ప్రపంచదేశాలను వణుకు పుట్టిస్తుంది. అయితే ఈ వైరస్ కూడా కోవిడ్ మాదిరి అధికంగా మరణాలు సంభవించేలా చేస్తుందా అనేది ప్రతి ఒక్కరి భయం. దీనిపై నిపుణులు ఏం చెబుతున్నారంటే..**




చైనాలో పుట్టిన HMPV (హ్యూమన్ మెటాప్న్యూమోవైరస్) కోవిడ్ మాదిరి ప్రపంచవ్యాప్తంగా వేగంగా వ్యాపిస్తుంది. భారత్ ఇప్పటికే ఈ వ్యాధి సంక్రమణపై అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. అయితే HMPV వైరస్‌తో COVID–19కి కొంత సారూప్యత ఉన్నట్లు నిపుణులు చెబుతున్నారు. గురుగ్రామ్‌లోని మారెంగో ఆసియా హాస్పిటల్స్‌లోని సీనియర్ కన్సల్టెంట్– ఇంటర్నల్ మెడిసిన్ డాక్టర్ దీక్షా గోయల్ మాట్లాడుతూ.. HMPV, COVID–19 మధ్య తేడాలు, సారూప్యతలను వెల్లడించారు.

HMPV **అంటే ఏమిటి?** డాక్టర్ దీక్షా గోయల్ మాట్లాడుతూ, HMPV అనేది శ్వాసకోశ వైరస్. ఇది ప్రధానంగా ఊపిరితిత్తులు, శరీరంలోని వాయుమార్గాలను ప్రభావితం చేస్తుంది. ఇది దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడ, శ్వాసలో గురక వంటి సాధారణ జలుబు వంటి లక్షణాలను కలిగిస్తుంది. ఇది సాధారణంగా చిన్నపిల్లలు, వృద్ధులు, బలహీనమైన రోగనిరోధక శక్తి ఉన్నవారిని ప్రభావితం చేస్తుంది. ఈ ఇన్ఫెక్షన్ అంటువ్యాధి వంటిది. చాలా కేసుల్లో తీవ్రత లేనప్పటికీ, తీవ్రమైన ఇన్ఫెక్షన్లు న్యుమోనియా లేదా బ్రోన్కియోలిటిస్‌కు దారితీస్తాయి. HMPV వైరస్ దశాబ్దాలుగా భూమిపై ఉనికిలో ఉన్నప్పటికీ అకస్మాత్తుగా వ్యాప్తి చెందడం, వ్యాధినిరోధకత బలహీనంగా ఉన్నవారిపై అధికంగా దాడి చేయడం వంటి.. వైరస్ ప్రవర్తనలోని ఈ మార్పులు ఆందోళన కలిగిస్తున్నాయి.

HMPV - **కోవిడ్–19 మధ్య వ్యత్యాసం అదే..** HMPV చుట్టూ అనేక అపోహలు కూడా ఉన్నాయి. ఇది COVID–19 వలె ప్రాణాంతకం కావచ్చని చాలా మంది భావిస్తున్నారు. నిజానికి, HMPV వైరస్ తీవ్రమైన శ్వాసకోశ అనారోగ్యానికి కారణం అవుతుందనేది వాస్తవమే. కొందరిలో తీవ్ర అనారోగ్యాన్ని కలిగించే అవకాశం ఉంది. COVID–19తో పోలిస్తే దాని మరణాల రేటు ప్రాబల్యం చాలా తక్కువ. HMPV సోకిన వారిలో తేలికపాటి నుంచి మధ్యస్తంగా అనారోగ్యాన్ని కలిగిస్తుంది. అయితే తీవ్రమైన కేసులు సాధారణంగా శిశువులు, వృద్ధులు, ఇతర రోగనిరోధక శక్తి లేనివారిలో సంభవిస్తాయి. అలాగే HMPV అనేది కోవిడ్–19 మాదిరి వేగంగా వ్యాప్తి చెందదు.

**ఈ వైరస్ వ్యాప్తికి దారితీసే కారకాలు ఇవే..**

చల్లని వాతావరణంలో గుమికూడి ఉంటే శ్వాసకోశ వైరస్‌లు వ్యాప్తి చెందుతాయి. COVID–19 మహమ్మారి కారణంగా విధించిన ఆంక్షలను ప్రస్తుతం దాదాపు సడలించబడ్డాయి. దీని మూలంగా మునుపటి మాదిరి వ్యక్తులు సన్నిహితంగా ఉండే అవకాశం ఉంది. దీంతో వైరస్ వ్యాప్తి చెందే ప్రమాదం లేకపోలేదు.

HMPVని **ఎలా నిరోధించాలి?...**

HMPVని నివారించడానికి.. తరచుగా చేతులు కడుక్కోవడం, ఇన్ఫెక్షన్ సోకిన వ్యక్తితో సంబంధాన్ని నివారించడం, నోరు, ముక్కును కప్పి దగ్గడం, తుమ్మడం వంటి పరిశుభ్రత పద్ధతులను పాటించాలి . అధికంగా జన సంచారం ఉన్న ప్రాంతాల్లో క్రిమిసంహారకం చేయాలి. మీకు వైరస్ సోకితే, వైరస్ చుట్టూ వ్యాపించకుండా ఇంట్లోనే ఉండి, విశ్రాంతి తీసుకోవాలి. హైడ్రేటెడ్ గా ఉండాలి. జ్వరం, జలుబుకు మందులు తీసుకోవాలి. లక్షణాలు తీవ్రంగా ఉంటే లేదా శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది లేదా అధిక జ్వరంతో ఇబ్బందిపడితే దగ్గరిలోని ఆస్పత్రికి వెళ్లి, వైద్య సహాయం తీసుకోవాలి.

# నిరుద్యోగ యువతకు బంపరాఫర్..

### డ్రోన్ శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానం

**నిరుద్యోగ యువతకు శుభవార్త.. డ్రోన్ టెక్నాలజీలో శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తూ ప్రకటన జారీ అయింది. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ప్రీమియం చెల్లించేందుకు ఈ నెల 15వ తేదీని తుది గడువుగా నిర్ణయించింది. ఈ పథకం కింద దేశంలోని పలు రాష్ట్రాల్లో నిరుద్యోగులకు డ్రోన్ శిక్షణ ఇస్తున్న సంగతి తెలిసిందే. రాష్ట్రంలో కూడా యువతకు శిక్షణ ఇచ్చేందుకు దరఖాస్తులు కోరుతోంది..**



**ప్రత్తిపాడు, జనవరి 10:** ఇంటర్ చదివిన నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించేందుకు డ్రోన్ ఆపరేటింగ్‌లో శిక్షణ అందించనున్నట్లు ఆంధ్రప్రదేశ్‌లోని ప్రత్తిపాడు మండల వ్యవసాయాధికారి కె అరుణ కుమారి తెలిపారు. 80 శాతం రాయితీతో ప్రభుత్వం డ్రోన్ సరఫరా చేస్తుందని అన్నారు. అయితే ప్రత్తిపాడు మండలానికి కేవలం రెండు డ్రోన్లకే అవకాశం ఉందని.. అర్హత, ఆసక్తి కలిగిన అభ్యర్థులు వ్యవసాయ శాఖ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. తుమ్మలపాలెం, యనమదల గ్రామాల్లో జనవరి 8న జరిగిన ‘పొలం పిలుస్తోంది’ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఆ రోజు గ్రామాల్లోని మొక్కజొన్న, శనగ పంటను ఆమె పరిశీలించారు. ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన ప్రీమియం చెల్లించేందుకు జనవరి 15 చివరి తేదీ అని తెలిపారు. రబీలో శనగ, మొక్కజొన్న పంట సాగు చేసిన రైతులు ఈ–క్రాప్‌లో పంట వివరాలు నమోదు చేయించుకోవాలని కోరారు. సెంట్రల్ టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్ (సీటెట్) డిసెంబర్ 2024 పరీక్ష తుది ఫలితాలు తాజాగా విడుదలయ్యాయి. అభ్యర్థులు రోల్ నెంబర్ ఎంటర్ చేసి ఫలితాలను పొందవచ్చు. గత ఏడాది డిసెంబర్ 14, 15 తేదీల్లో ఓఎంఆర్ ఆధారితంగా ఆఫ్‌లైన్ విధానంలో సీటెట్ పరీక్షలు జరిగిన సంగతి తెలిసిందే. కాగా సీటెట్? పరీక్ష ప్రతీ యేట రెండు సార్లు నిర్వహిస్తుంటారు. ఈ పరీక్ష మొత్తం రెండు పేపర్లకు ఉంటుంది. మొదటి పేపర్ ఒకటి నుంచి ఐదు తరగతులకు బోధించాలనుకునే వారికి ఉంటుంది. రెండో పేపర్ ఆరు నుంచి తొమ్మిదో తరగతుల వరకు బోధించాలనుకునే వారి కోసం నిర్వహిస్తారు. సీటెట్? స్కోర్‌కు లైఫ్ లాంగ్ ?వ్యాలిడిటీ ఉంటుంది. ఈ పరీక్షను దేశ వ్యాప్తంగా ఉన్న 20 ప్రధాన భాషల్లో నిర్వహిస్తారు. సీటెట్? స్కోర్ ఆధారంగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నడిచే స్కూళ్లలో ఉపాధ్యాయ నియామకాల్లో పరిగణనలోకి తీసుకుంటారు.

## అట్టహాసంగా గోకుల్ షెడ్ పథకం
# ప్రారంభోత్సవం

**- ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వీరభద్ర గౌడ్**





**కర్నూలు బ్యూరో జనవరి 10సూర్య న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు శుక్రవారం కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి వీరభద్ర గౌడ్ ఆంధ్రప్రదేశ్ గోకుల్ షెడ్ పథకంను కార్యకర్తల నడుమ అట్టహాసంగా ప్రారంభించారు. ఈ నేపథ్యంలో ఆలూరు పట్టణం నందు హత్తిబెలగల్ రోడ్డులో మరియు హాలహర్వి మండలం మాసునూర్ గ్రామం నందు ఆయన గోకుల షెడ్డులను ప్రారం భించి, కార్యకర్తలతో మాట్లాడారు. రాష్ట్రప్రజల మరియు కార్యకర్తల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని అందుకు అందరూ కలిసికట్టుగా పార్టీకి వెన్నుదన్నులా అండగా నిలిచి పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి ఆలూరు,హలహర్వి అధికారులు ఏపీడిఓ, ఏపీఓలు, ఫీల్డ్ అసిస్టెంట్లు మరియు ఆలూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మండల కన్వీనర్లు మరియు కార్యకర్తలు,తెలుగు యువత, ఐటీడీపి, టిఎన్ఎస్ఎఫ్, బివిజి టీం అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రీ సర్వే గ్రామసభపై అవగాహన ర్యాలీ




**సి.బెలగల్ జనవరి 10 సూర్య న్యూస్** మండలంలోని మండల రెవెన్యూ కార్యాలయం వారు ఎమ్మార్వో పురుషోత్తముడు ఆధ్వర్యంలో, ఈనెల 20వ తారీకు జరిగే రీ సర్వే గ్రామ సభపై తమ సిబ్బందితో రైతులకు అవగాహన కొరకు ర్యాలీ నిర్వహించారు . రీ సర్వే జరుగుతున్న సమయంలో రైతులు పొలాల దగ్గర అందుబాటులో ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో పురుషోత్తముడు, రి సర్వే డిటి వెంకటేశ్వర్లు, వీఆర్వోలు, వీఆర్ఏలు మొదలకు రెవెన్యూ సిబ్బంది సిబెళగల్ రైతులకు ర్యాలీ ద్వారా అవగాహన కల్పించారు.

## సీసీ రోడ్డు ప్రారంభోత్సవంలో పాల్గొన్న పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి



**పులివెందుల జనవరి 10 సూర్య న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పులివెందుల మండలంలోని ఈ.కొత్త పల్లె గ్రామంలో సిమెంట్ రోడ్డు శిలా ఫలకంను ప్రారంభించిన పులివెందుల టీడీపీ ఇంచార్జ్ మారెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి(బిటెక్ రవి) పులివెందుల మండల అధ్యక్షుడు మద్దరు వెంకట్రామిరెడ్డి ఈ కార్యక్రమంలో అధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పులివెందులలో ఘనంగా... ముక్కోటి ఏకాదశి వేడుకలు



**పులివెందుల జనవరి 10 సూర్యన్యూస్:** ముక్కోటి ఏకాదశి సందర్భంగా పులివెందుల పట్టణం లోని శ్రీ రంగనాథ స్వామి ఆలయం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయాల్లో శుక్రవారం ముక్కోటి ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివార్లను దర్శించుకునేందుకు భక్తులు క్యూ లైన్ లో నిలబడి ఉత్తర ద్వారం నుంచి ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు, కాయ కర్పూరాలు సమర్పించి తెల్లవారుజాము నుంచి భక్తులు అధిక సంఖ్యలో చేరుకొని స్వామివారి దర్శనం చేసుకున్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు అండగా
# వైసిపి నాయకులు

**నెల్లూరు/ కోవూరు జనవరి 10 సూర్యన్యూస్** కోవూరు గ్రామపంచాయతీలో విశిష్ట సేవలందిస్తూ పంచాయతీ అభివృద్ధికి పాటుపడుతున్న పారిశుద్ధ్య కార్మికులకు 18000



కనీస వేతనం ఇవ్వాలని, ప్రభుత్వం అందించే అన్ని సదుపాయాలు కల్పించాలని ,వారి సేవలు వెలకట్టలేవని వారికి ఇన్సూరెన్స్ సదుపాయం కల్పించాలని , ప్రజా సమస్యలపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందుంటుందని పంచాయతీ సెక్రటరీకి, పంచాయతీ సర్పంచ్ కి వినతిపత్రం అందించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల ప్రచార విభాగం అధ్యక్షులు అత్తిపల్లి అనూప్ రెడ్డి, మరియు వార్డు సభ్యులుఈ కార్యక్రమంలో మావులూరు వెంకటరమణారెడ్డి, సంపత్, రమేష్, శీను, బాలా, సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి చెన్నకేశవ స్వామి దర్శించుకున్న...
# రాష్ట్ర ఉపాధ్యక్షులు జితేందర్ గౌడ్ దంతపతులు

**పామిడి జనవరి 10 సూర్య న్యూస్ :** గుంతకల నియోజవర్గం మాజీ శాసనసభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆర్ జితేందర్ గౌడ్ ముక్కోటి ఏకాదశి సందర్భంగా పామిడి పట్టణంలో ఉన్నటువంటి చెన్నకేశవ స్వామి దేవాలయము నందు ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయంలో ఉన్నటువంటి చెన్నకేశవ స్వామి ని దర్శించుకున్నారు అక్కడ ఉన్నటువంటి ఆలయ ప్రధాన అర్చకులు స్వామివారికి ప్రత్యేకంగా ఆహ్వానించారు మరియు భోగేశ్వర స్వామి దేవాలయం లొ ఉన్నటువంటి మూలవిరాట్ ని దర్శించుకున్నారు పాత్రికేయులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రం సుభిక్షంగా ఉంది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దాన్ని గుర్తించి కచ్చితంగా న్యాయం చేయడమే గాక రాష్ట్రం వచ్చే ముక్కోటి





ఏకాదశికల రైతులు వ్యాపారస్తులు అందరికీ న్యాయం జరిగే కూటమి పరిపాలన ఉంటుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంహెచ్ లక్ష్మీనారాయణరెడ్డి, పట్టణ కన్వీనర్ జింకల రామకృష్ణ, యుగంధర్, మస్తాన్, వడ్డే శశి,శివారెడ్డి,రంగముని,గంప మల్లయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్ల
# ఇంటి స్థలాలు ఇవ్వాలి

**ఇంటి నిర్మాణం కోసం ఐదు లక్షల రూపాయలు మంజూరు చేయాలి - సిపిఐ డిమాండ్**

**హొళగుంద జనవరి 10 సూర్య న్యూస్:-** హొళగుంద మండలంలో సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం తాసిల్దార్ సతీష్ కి పెద్దహ్యాట గ్రామ సదస్సులో వినతి పత్రం సమస్యలతో



కూడిన వినతి పత్రాన్ని అందించారు. భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రాష్ట్ర పిలుపుమేరకు సిపిఐ మండల కార్యదర్శి పెద్దహ్యాట మారెప్ప మాట్లాడుతూ 2024 ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బడుగు బలహీన వర్గాల పేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు ,పట్టణాలలో రెండు సెంట్లు ఇంటి స్థలాలు ఇస్తామని అలాగే ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారనీ,ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి హామీలను నేరవేర్చాలని అన్నారు. అలాగే మండల కేంద్రమైన హొళగుందలో ఈబీసీ కాలనీలో 2004 నుంచి భూ పోరాటం చేసి అక్కడ నివసిస్తున్న ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, ఇంటి పట్టాలని మంజూరు చేయాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకుడు కృష్ణయ్య,ఏఐటీయూసీ మండల కార్యదర్శి రంగన్న, సిపిఐ నాయకులు వెంకన్న, యూసుఫ్, సలాంసాబ్, అమీర్,మహిళా సంఘం నాయకురాలు భూలక్ష్మి, వనజమ్మ, మీనాక్షి, బసమ్మ, జాహెదమ్మ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారుల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం
# ఎల్లప్పుడూ ముందుంటుంది

**నంద్యాల జనవరి 10 సూర్య న్యూస్ :** శ్రీశైలం జలాశయంలో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి 21 లక్షల చేప పిల్లలు వదిలారు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి సమక్షంలో శుక్రవారం పగిద్యాల మండలం నెహ్రూ నగర్ గ్రామంలో మత్స్యశాఖ ఆధ్వర్యంలో శ్రీశైలం జలాశయంలో చేపపిల్లల సీడ్ ను వదలారు. ఈ సందర్భంగా ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి మాట్లాడుతూమత్స్యకారుల ఆర్థిక ప్రగతికి ఇలాంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని ,టీడీపీ నాయకత్వంలోని ఉమ్మడి ప్రభుత్వం మత్స్యకారుల అభ్యున్నతికి నూతన పథకాలు ప్రవేశపెడుతూ వారికి స్థిరమైన జీవనోపాధి కల్పించేందుకు కట్టుబడి ఉందన్నారు ఉమ్మడి





కర్నూలు జిల్లా డీఎఫ్‌సీఎస్ చైర్మన్ బియస్ నవీన్ కుమార్ మాట్లాడుతూఈ కార్యక్రమం జలవనరుల సమర్థ వినియోగంతో పాటు మత్స్యకారుల ఆదాయాన్ని పెంచడంలో దోహద పడుతుందన్నారు కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ రాఘవ రెడ్డి డిప్యూటీ డైరెక్టర్ ఆఫీసర్ శ్యామల అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ సంధ్యారాణి పగిడాల ఎంపీడీవో సుమిత్రమ్మ నెహ్రూ నగర్ సర్పంచ్ కూరాకుల రాజేశ్వరి స్థానిక మత్స్యకారులు పాల్గొనగా మత్స్య సంపద పెంపొందించడం మత్స్యకారుల జీవితాల్లో వెలుగులతో కూడిన మార్పులు తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా మత్స్యశాఖ చర్యలు చేపడుతున్నట్లు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి తెలిపారు.

# తిరుపతి ఘటన బాధాకరం

**ఘటనపై న్యాయ విచారణ జరిపించాలి - ఆలూరు కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ**

**కర్నూలు బ్యూరో డిసెంబర్ 10 సూర్య న్యూస్:** తిరుపతి ఘటన అత్యంత బాధాకరమని కర్నూలు జిల్లా ఆలూరు తాలూకా కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ చిప్పగిరి లక్ష్మీనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆలూరు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పత్రికా ప్రకటన విడుదల చేస్తూ వైకుంఠ ఏకాదశి దర్శనం టోకెన్ల కోసం వచ్చిన భక్తులు తొక్కిసలాటలో భక్తులు ప్రాణాలు కోల్పోవడం అత్యంత బాధాకరమని, జరిగిన ఘటన పై న్యాయ విచారణ జరిపిం చాలని, మృతుల కుటుంబాలకు




ఆలూరు కాంగ్రెస్ కమిటీ తరపున ప్రగాఢ సానుభూతిని సంతాపాన్ని తెలియజేశారు. తిరుమల తిరుపతి దేవస్థాన చరిత్రలో తొలిసారిగా విషాదఘటన జరిగిందని అధికారులు ముందస్తు చర్యలు తీసుకోకపోవడం ఈ ఘటనకు కారణం కావచ్చని, మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు నష్టపరిహారం ప్రభుత్వం ప్రకటించాలని చిప్పగిరి లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లక్షలాది మంది భక్తులు వస్తారని తెలిసి కూడా కనీస ఏర్పాట్లు చేయకపోవడం పాలనా యంత్రాంగం మరియు టిటిడి పాలక మండలి వైఫల్యానికి నిదర్శనమనీ ఆరుగురు భక్తులు చనిపోయిన ఘటనపై నైతిక బాధ్యత రాష్ట్ర ప్రభుత్వం వహించాలని చనిపోయిన కుటుంబాలకు రూ.25 లక్షలు పరిహారం చెల్లించి చేతులు దులుపుకోవడం అన్యాయమని, ఒక్కో కుటుంబానికి కోటి రూపాయల పరిహారం ప్రకటించాలని, వారి ఇంట్లో అర్హులు ఉంటే ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు బాసటగా ప్రజా ప్రభుత్వం

**బడుగువానిలంకలో గోకులం షెడ్డులు**

**ప్రారంభించినఎమ్మెల్యేసత్యానందరావు,జనసేన ఇంచార్జ్ శ్రీనివాస్**

**ఆలమూరు జనవరి 10సూర్య న్యూస్ :** రైతులకుబాసటగాతెలుగుదేశం,జనసేన,భాజపా కూటమి ప్రజా ప్రభుత్వం బాసటగా నిలుస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానం



దరావు అన్నారు. ఆలమూరు మండలం బడుగువానిలంక గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన గోకులం షెడ్డులను ఎమ్మెల్యే సత్యానంద రావు, కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా సత్యానంద రావు మాట్లాడుతూ పాడి రైతులకు అండగా నిలిచేందుకు ఈ గోకులం పథకం ఉపయోగపడుతుందన్నారు. గ్రామంలో మూడు గోకులం షెడ్డులను ప్రారంభించామని ఆలమూరు మండలంలో 49 గోకులాలు మంజూరు చేశామని అందులో 22 పూర్తి చేశామని,మిగతా వాటిని ఈ నెలాఖరులోగా పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. ఈకార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఏకాదశి సందర్భంగా భక్తులతో కిటికీలాడిన పలు దేవాలయాలు

**పామిడి జనవరి 10 సూర్య న్యూస్ :** ముక్కోటి ఏకాదశి సందర్భంగా పామిడి పట్టణంలో ఉన్నటువంటి గజా గరుడ దేవాలయం తగ్గు దేవాలయం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ దేవాలయం శ్రీ భోగేశ్వర దేవాలయం స్వామివారిని దర్శించుకునేందుకు బారులు తీరారు పలు ముల్లోకాలను దర్శించుకున్న ఒక్కటే ముక్కోటి ఏకాదశి రోజు స్వామివారిని దర్శించుకుంటే ఎప్పటికీ సభ్యులతోపాటు మన గ్రామాలు కూడా అభివృద్ధి చెందాలని ఉద్దేశంతోనే ముక్కోటి ఏకాదశి రోజు ఉత్తర ద్వారం ద్వారా స్వామివారిని దర్శించుకుంటే కుటుంబాలు ఎప్పటికీ తుభిక్షంగా ఉంటాయని పురాణాలే చెప్పాయి ఈ మధ్యకాలంలో చాలామంది ప్రజాప్రతినిధులు అపారస్తులు కేవలం ధన సంపాదన కోసమే అందుకోసమే మనమందరం ముక్కోటి ఏకాదశి రోజైనా దర్శించుకోవాలని ఉద్దేశంతోనే చాలామంది భక్తులు స్వామివారిని దర్శించుకునేందుకు బారులు తీరారు ఏది ఏమైనా ఏడుకొండలవాడా వెంకటరమణా గోవిందా గోవిందా అనుకుంటూ పెద్ద ఎత్తున





కీర్తనలు చేసుకుంటూ పల్లకి సేవ కూడా చేశారు అనంతరం భక్తాదులు మాట్లాడుతూ ముక్కోటి సందర్భంగా స్వామివారిని దర్శించుకుంటే మా కుటుంబాలు సభ్యులు కొంతమంది ఉద్యోగాలు రాక అనారోగ్యం ఉన్నవారు కూడా ముక్కోటి ఏకాదశి రోజు స్వామివారిని దర్శించుకున్న అన్ని రకాల అభివృద్ధి చెందడం ఖాయమని భక్తాలు తెలియజేశారు.

## మారెమ్మ దేవి ఆలయంలో బిజెపి నాయకుల
# ప్రత్యేక పూజ కార్యక్రమలు

**గోరంట్ల జనవరి 10 సూర్య న్యూస్** మండల పరిధిలో గల గుమ్మయ్య గారి పల్లి వద్ద వెలసిన శ్రీ అన్నపూర్ణ మారెమ్మ దేవి దేవాలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ట్రస్ట్



చైర్మన్ ఆలయ పూజారి దేవిరాజు స్వామి ఆధ్వర్యంలో బిజెపి నాయకులు శ్రీ సత్య సాయి జిల్లా బిజెపి అధ్యక్షులు జిఎం శేఖర్ సోదరుడు జిఎం సురేష్ ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ పూజారి దేవి స్వామి జిఎం సురేష్ ని ఘనంగా సన్మానించారు. బిజెపి మండల అధ్యక్షులు బోయ లక్ష్మీనారాయణ అసెంబ్లీ కన్వీనర్ మేదర శ్రీనివాసులు, శంకర్ భజంత్రీ, పాలసముద్రం సాగునీటి సంఘం అధ్యక్షులు హరినాథ్ రెడ్డి, చలమయ్య గారి పల్లి ముద్దు కృష్ణ శేషు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో పురుషోత్తము ను సన్మానించిన
# సి.బెళగల్ టిడిపి నాయకులు



**సి.బెళగల్ జనవరి 10 సూర్య న్యూస్** మండలంలోని రెవెన్యూ కార్యాలయంలో డిప్యూటీ తాహ సిల్దారుగా విధులు నిర్వహిస్తున్న పురుషోత్తముడు వారికి కర్నూల్ కలెక్టర్ వారి ఉత్తర్వుల ప్రకారం అదనంగా ఎమ్మార్వో గా పూర్తి బాధ్యతలు అప్పగించడంతో సి.బెళగల్ మండల టిడిపి నాయకులు పూలమాలతో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మండల మాజీ ఎంపీటీసీ ధనుంజయ, భీమన్న ,ఉన్నత పాఠశాల చైర్మన్ గోవిందు, చికెన్ ఈరన్న, ఫోటో రాముడు, మన్సూరు, బుడ్డన్న, చెన్నకేశవులు, మద్దిలేటి, బండల వలి, వలి, వడ్డే వీరేశ్, వడ్డె రామాంజనేయులు మొదలగువారు పాల్గొన్నారు.

## రావులపాలెం బస్ డిపో పారిశుధ్య
# కార్మికులకు చీరలు పంపిణీ

### పాల్గొన్న ఎమ్మెల్యే సత్యానందరావు,జనసేన ఇంచార్జ్ శ్రీనివాస్





**రావులపాలెం జనవరి 10సూర్య న్యూస్ :** రావులపాలెం బస్ డిపోలో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న వారికి సంక్రాంతి పండుగ వస్తున్న తరుణంలో మైగాపుల గురవయ్య నాయుడు సమకూర్చిన చీరలను కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానంద రావు, నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం మండల పార్టీ అధ్యక్షులు గుత్తుల పట్టాభి రామారావు, కోనసీమ జిల్లా తెలుగు యువత చిలువూరి సతీష్ రాజు, జక్కంపూడి వెంకటస్వామి,కె వి సత్యనారాయణ రెడ్డీ (చిన్న కె వి ),పెచ్చేటి చిన్నారావు,అంబటి కిషోర్ కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## వ్యవసాయ అనుసంధానంగా పాడి పరిశ్రమతో
# ఎన్నో లాభాలు పొందవచ్చు - బన్నూరు

**మహానంది జనవరి 10సూర్య న్యూస్ :** వ్యవసాయ అనుసంధానంగా పాడి పరిశ్రమతో ఎన్నో లాభాలు పొందవచ్చు అని కేసు కెనాల్ అభివృద్ధి అధ్యక్షుడు బన్ను రామలింగారెడ్డి



అన్నారు.శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదేశాల మేరకు మండలంలో శుక్రవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని గోకుల షెడ్డును ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గోకులం పథకం ద్వారా ప్రభుత్వం 90% రాయితీతో పశువుల్లో పోషకులకు గోకుల షెడ్డు నిర్మాణానికి చైతన్ ఇస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పసుపులు అర్హులైన లబ్ధిదారులకు గోకులం షెడ్డును నిర్మించి వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మహానంది మండలం అధ్యక్షురాలు బుడ్డారెడ్డి యశస్విని, మహానంది మండల తెలుగుదేశం అధ్యక్షులు ఉల్లి మధు, మహానంది మండలం ఎన్ ఆర్ జి ఎస్ ఏ ఓ మనోహర్, తెలుగుదేశం నాయకులు నరాల మౌళేశ్వర్ రెడ్డి, జనసేన నాయకులు జంగం మహేష్ తెలుగుదేశం కార్యకర్తలు, జనసేన కార్యకర్తలు ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పూర్తి స్థాయిలో ఉపయోగంలోకి హైవే పాలేరు వంతెన

**జగ్గయ్యపేట జనవరి10 సూర్య న్యూస్ :** హైదరాబాద్ – విజయవాడ 65 వ జాతీయ రహదారి పై ఇటీవల కురిసిన వర్షాలకు వరద ఉధృతికి పాక్షికంగా దెబ్బతిన్న గరికపాడు



వద్దగల పాలేరు వంతెన పునర్నిర్మాణం పూర్తి అయింది. ఈ వంతెనపై పూర్తి స్థాయిలో వాహనాల రాకపోకలను స్థానిక శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) శుక్రవారం పునః ప్రారంభించారు. గత నాలుగు నెలలుగా వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవ తీసుకొని హైవే అధికారి నాగేశ్వరరావు తో మాట్లాడి వంతెన మరమ్మత్తులు త్వరగా పూర్తయ్యే విధంగా చర్యలు తీసుకున్నారు. పనులు పూర్తి కావడంతో జాతీయ రహదారిలో నాలుగు లైన్ లు వాహనాలు ప్రయాణించుటకు శాసనసభ్యులు జెండా ఊపి రాకపోకలకు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కట్టా వెంకట నరసింహారావు, కసుకుర్తి శ్రీనివాసరావు, యానాల గోపీచంద్, కానూరి కిషోర్, మాదినేని నాగకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## పిఠాపురంలో మినీ గోకులాలు ప్రారంభించిన...
# ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

**కాకినాడ / పిఠాపురం బ్యూరో10 సూర్య న్యూస్** రైతు శ్రీయాతం నాగేశ్వరరావుకి గోవులు అందజేత రాష్ట్రవ్యాప్తంగా 12,500 గోకులాలకు లాంఛనంగా ప్రారంభోత్సవం మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణాభివృద్ధి శాఖ నిధులతో అతి తక్కువ సమయంలో గోకులాల నిర్మాణంరాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి పవన్ కళ్యాణ్ పిఠాపురం నియోజకవర్గం కుమారపురంలో మినీ గోకులాన్ని ప్రాంభించారు. కృష్ణుడి ఆలయం వద్ద నిర్మించిన ఈ గోకులాన్ని ప్రారంభించి రైతు యాతం నాగేశ్వరరావుకి అందజేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ నిధులతో రూ.1.85 లక్షల వ్యయంతో దీన్ని నిర్మించారు. మినీ గోకులాన్ని ప్రారంభించి నాలుగు గోవులను రైతుకి అందజేశారు. ఇదే వేదిక నుంచి రాష్ట్రవ్యాప్తంగా నిర్మించిన 12,500 మినీ గోకులం షెడ్లను లాంఛనంగా ప్రారంభించారు. అతి తక్కువ సమయంలో భారీ సంఖ్యలో గోకులాల నిర్మాణం పూర్తి చేసి రికార్డు సృష్టించారు. కొబ్బరికాయ కొట్టి శాస్త్రోక్తంగా కుమారపురం మినీ గోకులాన్ని ప్రారంభించిన పవన్ కళ్యాణ్ గోమాతను పూజించి పశుగ్రాసాన్ని అందించారు. అనంతరం గోకులం నిర్మాణ శైలిని పరిశీలించారు. గోకులం షెడ్లలో ఏర్పాటు చేస్తున్న మౌలిక వసతులను పశుసంవర్ధక శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పశుసంవర్ధక శాఖ



ఆధ్వర్యంలో పాడి రైతులకు అందిస్తున్న సదుపాయాలపై ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ ను పరిశీలించారు. పశువులకు అందిస్తున్న దాణా, అందుబాటులో ఉన్న పశుగ్రాసం వంగడాలు, పశుగణాభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను ఈ చిత్ర ప్రదర్శన ద్వారా క్షుణ్ణంగా అధ్యయనం చేశారు. పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో పిఠాపురం నియోజకవర్గం పరిధిలో ఇప్పటి వరకు పూర్తి చేసిన అభివృద్ధి పనుల వివరాలతో కూడిన పోస్టర్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, పంచాయతీరాజ్



గ్రామీణాభివృద్ధిశాఖ ముఖ్య కార్యదర్శి శ్రీ శశిభూషణ్ కుమార్, కమిషనర్ కృష్ణ తేజ, జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి, ఎస్పీ శ్రీ విక్రాంత్ పాటిల్, పౌరసరఫరాల కార్పోరేషన్ ఛైర్మన్ తోట సుధీర్, ఏపీ టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయ కుమార్, కౌడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి, పిఠాపురం నియోజకవర్గం జనసేన, టీడీపీ, బీజేపీ ఇంఛార్జులు మర్రెడ్డి శ్రీనివాస్, ఎస్వీఎస్ఎన్ వర్మ, కృష్ణంరాజు ఇతర ఉన్నతాధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## మహానంది మోడల్ స్కూల్ కు మరోసారి
# జాతీయ వేదికపై గుర్తింపు

**మహానంది జనవరి 10సూర్య న్యూస్:** ఈ ఏడాది జాతీయస్థాయిలో నేషనల్ సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్మెంట్ నిర్వహించిన గ్రీన్ స్కూల్ ప్రోగ్రాం ఆడిట్ నందు ఏ పి మోడల్





స్కూల్, మహానంది గ్రీన్ రేట్ సాధించడం జరిగింది. జాతీయ స్థాయి ఆడిట్ లో మన రాష్ట్రం నుంచి 113 పాఠశాల లు జిఎస్పీ ఆడిట్ సబ్మిట్ చేయగా అందులో కేవలం 16 స్కూల్ మాత్రమే గ్రీన్ రేట్ సాధించాయి. మన నంద్యాల జిల్లా నుంచి ఏపీ మోడల్ స్కూల్ మహానంది పాఠశాల మాత్రమే గ్రీన్ రేట్ సాధించింది. ఈ పాఠశాలకు ఫిబ్రవరి 4వ తేదీన ఢిల్లీలో జరిగే జాతీయ జి ఎస్ పి కార్నివాల్ నందు గ్రీన్ సర్టిఫికెట్ ను బహుకరిస్తారు. జంతుశాస్త్ర అధ్యాపకురాలు అసిఫా భాను, వ్యవసాయ వృత్తి విద్య ఉపాధ్యాయురాలు శ్రీకళ మరియు విద్యార్థి బృందం చేసిన కృషితో జాతీయ స్థాయి గుర్తిపు మరలా పాఠశాలకే కాకుండా జిల్లాకు కూడా దక్కిందని పాఠశాల ప్రిన్సిపాల్ లక్ష్మణ రావు అన్నారు. ఈ విజయానికి సహకారం అందించిన ఉపాధ్యాయ మరియు కార్యాలయ సిబ్బందితో పాటు విద్యార్థుల కృషిని ఆయన అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలకు కృషి చేయనున్నట్లు తెలిపారు.

## జగన్మోహన్ రెడ్డిని కలిసిన
# డివిఆర్ కె చౌదరి



**ఉమ్మడి పశ్చిమ గోదావరి బ్యూరో జనవరి 10 సూర్య న్యూస్ :** దెందులూరు మండలం పోతునూరు గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, వైఎస్ఆర్సిపి నాయకుడు డి వి ఆర్ కె చౌదరి మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి ని క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి దెందులూరు నియోజకవర్గంలోని వైసిపి నాయకులు, కార్యకర్తలపై జరుగుతున్న దాడులను, ప్రస్తుత రాజకీయ పరిణామాలను జగన్ కు డివిఆర్ కే చౌదరి వివరించారు.

## టి.టి.డి. నిర్లక్ష్యంతో ఆరుగురు భక్తుల
# నిండు ప్రాణాలు కోల్పోయారు

### ఇందుకు పూర్తి బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిదే...

**గుంతకల్లు జనవరి 10 సూర్య న్యూస్ :** పట్టణంలోని తిలక్ నగర్ లోఉన్న కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.మహేంద్ర ఆధ్వర్యంలో జిల్లా నాయకులు గాలి మల్లికార్జున, షేక్ అలమ్ నవాజ్ ,కాంగ్రెస్ పార్టీ ఆలూరు నియోజకవర్గం సమన్వయకర్త



చిప్పగిరి లక్ష్మీనారాయణ, వై.వి. రహమతుల్లా,ఫిరోజ్ ఖాన్, మైనార్టీ పట్టణ అధ్యక్షులు నబి రసూల్,పట్టణ మహిళ అధ్య క్షురాలు ఎం.సువర్ణ సమక్షం లో విలేకరుల సమావేశం లో నాయకులు మాట్లాడుతూ తిరుపతిలో వైకుంఠం ద్వారా దర్శనం టికెట్ జారి కేంద్రాల వద్ద తొక్కి సలాటలో శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తులు మృతి చెందిన వారికి కాంగ్రెస్ పార్టీ తరపున రెండు నిమిషాలు మౌనం పాటించి వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని కోరుకుం టూ అలాగే గాయపడిన వ్యక్తులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తూ ప్రపంచ దేశానికి ఆరాధ్య దేవుడు ఏడుకొండల స్వామి దగ్గర ఆరుగురు మృతి చెందడం అక్కడున్న కొంతమందికి గాయాలు కావడం,భక్తుల ప్రాణాలు పోవడానికి, గాయాలు కావడానికి తిరుమల దేవస్థానం అధికారుల నిర్లక్ష్యం మరియు రాష్ట్ర ప్రభుత్వం ఈ బాధ్యత వహించాలని భక్తులు వైకుంఠ ఏకాదశి కి తిరుమల అధికారులు పది రోజుల నుండి ప్రచారం చేయడంతో మరి విపరీతంగా భక్తులు రావడం తొక్కిసలాట జరగడానికి కారకులయ్యారు. భక్తులను ఆహ్వానించి మృతి చెందేలా చేశారు. కాబట్టి మృతి చెందిన కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయలు ఇచ్చి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని అక్కడ గాయ పడిన భక్తులకు మెరుగైన ఆరోగ్యచికిత్స అందించి వారికి ఒక్కొక్కరికి 60 లక్షల రూపాయలు అందించి ఆ కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ మృతి చెందిన కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ..నిర్లక్ష్యం వహించిన తిరుమల దేవస్థానం, మరియు రాష్ట్రప్రభుత్వ అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని భక్తుల ప్రాణాలతో చలగాటం ఆడటం మంచిది కాదని ఇలాంటి విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వహిస్తే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజల పక్షాన నిలబడి న్యాయ పోరాటం చేస్తామని హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ సమావేశంలో నరసన్న,రామచంద్ర, తాయిదాస్, మస్తాన్,శ్రీనివాసులు, కిష్టప్ప, మంజునాథ్,వినోద్ కుమార్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో...
# దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుంది

### కేంద్ర ఆర్థిక శాఖ సహాయ రాష్ట్ర మంత్రి పంకజ్ చౌదరి

**గోరంట్ల జనవరి10 సూర్య న్యూస్** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలో పయనిస్తుంది అని కేంద్ర ఆర్థిక శాఖ సహాయ రాష్ట్ర మంత్రి పంకజ్ చౌదరి పేర్కొన్నారు. శుక్రవారం శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండల పరిధిలోని పాలసముద్రంలో నాసిన్ వద్ద పలు అభివృద్ధి కార్యక్రమాలలో కేంద్ర మంత్రి పాల్గొన్నారు. పాలసముద్రంలోని నేషనల్ అకాడమీ ఆఫ్ కస్టమ్స్ ఇన్డైరెక్ట్ టాక్సెస్ అండ్ నార్కోటిక్స్ అకాడమిలో 74వ ఇండియన్ రెవిన్యూ సర్వీసెస్ ( ఐ ఆర్ ఎస్ )పాసింగ్ ఔట్ పరేడ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర ఆర్థిక శాఖ సహాయ రాష్ట్ర మంత్రి పంకజ్ చౌదరి హాజరయ్యారు. ఆయనతో పాటు ఐఆర్ఎస్ అధికారి ఓ ఎస్ హెచ్ అలేక్ష్ ఉత్తమ్, ఐపీఎస్ నీరజ్ మిశ్రా, కలెక్టర్ చేతన్, ఎస్పీలు రత్న, రవీంద్ర గుప్తాపాల్గొన్నారు. మొదటిసారిగా నాసిన్ అకాడమీకి వచ్చిన మంత్రి పరేడ్ ను పరిశీలించి, ట్రైనీ ఐపీ ఎస్ ల నుంచి గౌరవవందనం స్వీకరించారు. అనంతరం




ట్రైనీ ఆఫీసర్లకు బంగారు పథకాలను అందించారు. ఈ సందర్భంగా మంత్రి పంకజ్ చౌదరి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో దేశం అభివృద్ధి పథంలోనడుస్తోందన్నారు. స్టార్టప్ ఇండియా, స్టాండప్ ఇండియా, ప్రధానమంత్రి ముద్ర యోజన పథకాలు ప్రవేశపెట్టి పేద బలహీనవర్గాల యువతి యువకులకు ఉపాధి కల్పించడమే ముఖ్య ఉద్దేశంగా పనిచేస్తుందన్నారు. 2047 నాటికి వికసిత భారత్ ద్వారా భారతదేశ దిశా దశ నిర్దేశాన్ని మార్చడమే ముఖ్య ఉద్దేశమని పంకజ్ చౌదరి తెలిపారు. ఈ 74వ బ్యాచ్ ద్వారా ఇండియన్ రెవిన్యూ సర్వీసెస్ ద్వారా బయటికి వచ్చే ఆఫీసర్లు దేశంలోని నలుమూలల వారి సేవలను అందించడంలో పరిపూర్ణులు అవుతారని ఆశిస్తున్నానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

## తిరుమలలో ముక్కోటి వైభవం...
# ప్రముఖుల దర్శనం అరుదైన ఘట్టం

**ఉత్తర ద్వారం ద్వారా శ్రీవారిని దర్శించుకున్న**
**టీటీడీ బోర్డు మెంబర్ ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కుటుంబం**

**కాకినాడ బ్యూరో/జగ్గంపేట జనవరి 10 సూర్య న్యూస్** తిరుపతి,తిరుమల శ్రీవారి ఆలయంలో ఉత్తర ద్వారాలు తెరుచుకున్నాయి. గోవింద నామస్మరణ తో భక్తులు తరలివస్తున్నారు. దర్శనం కోసం భారీగా భక్తులు బారులు తీరారు. స్వామి వారికి ఏకాంతంగా కైంకర్యాలు, అభిషేకాలు నిర్వహించిన తరువాత భక్తులకు దర్శనానికి అనుమతి ఇచ్చారు. పలువురు ప్రముఖులు శ్రీవారిని దర్శించుకున్నారు. జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ మణి దంపతులు, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు, నెహ్రూ మనవడు జ్యోతుల అనీష్ నెహ్రూ, జ్యోతుల నెహ్రూ కుమార్తె అల్లుడు తోట సునీత సర్వారాయుడు దంపతులు ఉత్తర ద్వారం ద్వారా శ్రీవారిని దర్శనం చేసుకున్నారు, బంగారు వాకిలిలోని బంగారు రథాన్ని కూడా దర్శించుకున్నారు. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ పది రోజుల పాటు ఉత్తర ద్వార దర్శకం కల్పిస్తూ టీటీడీ నిర్ణయం తీసుకుంది అని దర్శనం కోసం ఏర్పాటు చేసిన టోకెన్ల కేంద్రం లో జరిగిన తొక్కిసలాటలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు అని ఆ విషాద ఘటన చాలా బాధాకరమని వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను అన్నారు. తిరుమలలో ఈ తెల్లవారు జామున స్వామి వారికి ముందుగా ఏకాంత పూజలు చేశారు. తర్వాత అభిషేకం సేవ నిర్వహించి ఆ తర్వాత ఉదయం 3.45 కి భక్తులను స్వామి వారి దర్శనానికి అనుమతి ఇచ్చారని. దీంతో, భక్తులు సాక్షాత్తూ శ్రీ మహా విష్ణువును వైకుంఠంలో చూసిన అనిర్వచనీయ ఆనందాన్ని సొంతం చేసుకున్నారని ప్రపంచ మానవాళి అందర్నీ ఆయన కరుణాకటాక్షాలతో ఆశీర్వదించాలని నెహ్రూ కోరారు.



## ఇంటి నిర్మాణ వ్యయాన్ని ఐదు లక్షలకు
# పెంచి ఇవ్వాలి : సీపీఐ

**దేవనకొండ జనవరి 10 సూర్య న్యూస్:** ఎన్నికల ముందు ఎన్డీఏ ప్రభుత్వ హామీ మేరకు గ్రామాల్లో 3 సెంట్లు, పట్టణాల్లో 2 సెంట్లు ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇచ్చారని,ఆ హామీని వెంటనే అమలు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి ఎం.నరసారావు, రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల తహసీల్దార్ కార్యాలయం ముందు జరిగిన ఆందోళనలో అర్హులైన లబ్ధిదారులతో ఇల్లు,ఇళ్ళ స్థలాల కోసం ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... గత వైసిపి ప్రభుత్వ హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో సెంటు చొప్పున ఇళ్ల స్థలాలు పట్టాలివ్వడం జరిగిందన్నారు. అయితే గత ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల స్థలాలు పట్టణాలకు సుదూరంగా, నివాసయోగ్యం కానీ ప్రాంతాలలో కేటాయించడం జరిగిందని, ఇప్పటివరకు ఇళ్ల స్థలాలు చూపలేదని అన్నారు. ప్రభుత్వం ఇచ్చే ఒక సెంటు స్థలం పేదలనివాసానికి ఏమాత్రం సరిపోదని, ఆనాడే సిపిఐ,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘాలు ప్రభుత్వానికి విన్నవించినప్పటికీ ఖాతారు చేయలేదని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు గ్రామాల్లో మూడు సెంట్లు పట్టణాల్లో రెండు సెంట్లు ఇస్తానని హామీ ఇచ్చారని, అదేవిధంగా అధికారం లోకి వచ్చిన తర్వాత కూడా పేదల ఇంటి నిర్మాణానికి 4 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందిస్తామని చెప్పారని అన్నారు. పేదల ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఆర్థిక సహాయం చేసి, సిమెంటు, ఇసుక,కడ్డీ, ఇటుకలు ప్రభుత్వమే ఉచితంగా అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సి.కృష్ణ, జె.హరికృష్ణ, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి కె.భాస్కర్ ,తిమ్మప్ప, నరసింహులు,భాష, నాగేశ్వరరావు, శ్రీనివాసులు, రామంజి,మధు,రఫీ, నరేష్, సూరి, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతి సంఘటన ముఖ్యమంత్రి చంద్రబాబు
# వైఫల్యమే మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి

**భక్తులకు జరిగిన ఘటన ఎంతో బాధాకరం**

**బాధిత కుటుంబాలకు 50 లక్షల పరిహారం ఇవ్వాలి చిర్ల**

**రావులపాలెం జనవరి 10 సూర్య న్యూస్ :** తిరుపతి సంఘటన ప్రతి ఒక్కరిని కన్నీళ్ళకు గురిచేసిందని ఇది ముఖ్యమంత్రి చంద్రబాబు వైఫల్యమే అని మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి



ధ్వజమెత్తారు. శుక్రవారం రావులపాలెం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద జరిగిన మీడియా సమావేశంలో మాజీ శాసనసభ్యులు చిర్ల జగ్గిరెడ్డి మాట్లాడారు.గతంలో ఎన్నడు వైకుంఠ ద్వారం దర్శనం విషయంలో ఇటువంటి ప్రమాదాలు చోటు చేసుకోలేదని ఇప్పుడు భక్తులు చనిపోవడం బాధాకరం ఆయన అన్నారు. ఇది కచ్చితంగా కూటమి ప్రభుత్వం వైఫల్యమేనని, అలాగే తిరుపతి పై అబద్ధాలు మాట్లాడుతూ లడ్డును అపహాస్యం చేసి దానిని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పై మోపే ప్రయత్నం చేశారని పేర్కొన్నారు. భక్తుల ప్రమాదం విషయంలో కేవలం డిఎస్పి పై చర్యలు తీసుకుని పెద్దలను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు.జరిగిన ఘటనను కప్పిపుచ్చేందుకు కూటమినేతలు సినిమా చూపించారు.చంద్రబాబు తిరుపతి పర్యటన ప్రజలను మభ్యపెట్టేందుకు చేసిన ప్రయత్నమే అని బాధితులకు 50 లక్షల రూపాయల పరిహారం కచ్చితంగా అందించాలి అని ఆయన కోరారు.పరిహారం ప్రభుత్వమే ఇవ్వాలి టిటిడి నిధుల నుంచి తీసుకోకూడదు అని ఇదంతా దేవుడి తప్పేనని పురందేశ్వరి వ్యాఖ్యానించటం దారుణం చివరకు జరిగిన తప్పును వెంకటేశ్వర స్వామి పై ఆపాదించే ప్రయత్నం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ విషయంలో బాధ్యత కుటుంబాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు క్షమాపణ చెప్పి చనిపోయిన వారికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కోనసీమకు ద్వారం వద్ద కొవ్వొత్తుల పట్టుకుని ర్యాలీ నిర్వహించి తిరుపతి భక్తుల విషయంలో నిద్రపోతున్న ప్రభుత్వం లేవాలంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల జడ్పీటీసీలు, ఎంపీపీలు, మండల కన్వీనర్లు, మండల బూత్ మేనేజర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైకుంఠ ద్వార దర్శనం- పోటెత్తిన భక్త జనం

**నంద్యాల జనవరి 10సూర్య న్యూస్ :**









వైకుంఠ ఏకాదశి వేళ జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలు అయిన శ్రీశైలం, అహోబిలం, మహానంది ఆలయాల్లో భక్తులు ఉత్తర ద్వార దర్శనం చేసుకొన్నారు.దేవాలయాల కు భక్తులు పోటెత్తుతున్నారు.విష్ణువును దర్శించుకుంటే వైకుంఠం ప్రాప్తిస్తుందని భక్తుల నమ్మకం. దీంతో ఈ పుణ్య రోజున భక్తులు లక్షలాదిగా వైష్ణవాలయాలకు తరలి వస్తున్నారు. దీంతీ ఆలయాల్లో ప్రత్యేక ఏర్పాట్లు చేసారు. రెండు రాష్ట్రాల్లోని ప్రముఖ పుణ్యక్షేత్రాలకు తెల్లవారు జాము నుంచే భక్తులకు ఉత్తర ద్వార దర్శనం కల్పించారు. ప్రముఖులతో పాటుగా సాధారణ భక్తులు సైతం దర్శనం చేసుకుంటున్నారు. వైకుంఠ ఏకాదశి సందర్భంగా శుక్రవారం తెల్లవారుజామున సీతారామచంద్రస్వామి వారు ప్రత్యేక అలంకారంలో సిద్ధమై ఉత్తరం వైపు నుంచి వచ్చి ఉత్తరద్వారం లో వేంచేయడమైనది.అనంతరం ఉత్తర గాలిగోపురం వాకిలికి ద్వార పూజ చేసి అనంతరం ఉపచార పూజ,తిరుప్పావై సేవ చేయడమైనది.అహోబిలంలోని లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకునేందుకు భక్తులు ఉదయం నుంచే పెద్దఎత్తున తరలివచ్చారు.ఉత్తర ద్వారం నుంచి స్వామివారిని దర్శించుకున్నారు. మొక్కులు చెల్లించుకుని.. తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. పెద్దఎత్తున వస్తున్న భక్తుల కోసం ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు. క్యూలైన్లలో ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు. ఆలయ ప్రాంగణం, ప్రసాదాల కౌంటర్ల వద్ద భక్తుల సందడి నెలకొంది.అలాగే నంద్యాలలోని గుడిపాటి గడ్డ లో అతి పురాతనమైన శ్రీ వెంకటేశ్వర స్వామి లో ఉదయం నుంచి భక్తులు పోటెత్తి ఉత్తర ద్వారా దర్శనం చేసుకున్నారు. గడేముల మండలం జిందాల్ ఫ్యాక్టరీ లో ఉన్న వెంకటేశ్వర స్వామి గుడి కి భక్తులు పోటెత్తారు. ఈ కార్యక్రమంలో ఉభయ దాతలైన మాజీ ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి,రామపుల్లమ్మ దంపతులు మరియు ఆలయ ఏఈఓ యర్రమల మధు, గాయత్రి దంపతులతో పాటు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు .

## ప్రకాష్ నగర్ క్రికెట్ ప్రీమియర్ లీగ్
# ప్రారంభోత్సవం

**మిర్యాలగూడ టౌన్ జనవరి 10 సూర్య న్యూస్** మిర్యాలగూడ పట్టణం ప్రకాష్ నగర్ 9వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అవుట శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రకాష్ నగర్ క్రికెట్ ప్రీమియర్ లీగ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.వారు టాస్ వేసి పోటీలను ప్రారంభించారు. ఉత్సాహంగా బ్యాటింగ్, బౌలింగ్ చేసి క్రీడాకారులను ఉత్సాహ పరిచారు. వారితో పాటు జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు,5 వ వార్డ్ ఈదులగూడెం కౌన్సిలర్ ముదిరెడ్డి నర్సిరెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ సోషల్ మీడియా కన్వర్ పాతూరి శరత్,ఆర్గనైజర్ జాస్తి అమర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.క్రికెట్ కిట్ దాత సామాజిక వేత్త డాక్టర్ మునీర్ అందించారు. కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు చిలివేరు కళ్యాణ్, కుంభం సురేష్, నుమాన్,నిలం సురేష్,కృష్ణ, అనిల్, చింటూ, ఉపేందర్, శివ,నార్ల రవి,సోహెల్, శ్రీను,ఇమ్రాన్,గణేష్,సందీప్.కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు వల్లమల్ల రవికుమార్,చోల్లెటి ప్రవీణ్, బాలు నాయక్, విజయ్,శ్రీను,8వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చక్రి నాయక్, జగన్,కాంగ్రెస్ పార్టీనాయకులు,కార్యకర్తలు, బి ఎల్ ఆర్ బ్రదర్స్,తదితరులు పాల్గొన్నారు.





## వెలుగు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మచిలీపట్నంలో
# సంక్రాంతి సంబరాలు







**కృష్ణా బ్యూరో జనవరి 10సూర్య న్యూస్ :** స్థానిక మున్సిపల్ రుస్తుం బాధ పార్కు బాలికల హైస్కూల్ నందు వెలుగు ఫౌండేషన్ చైర్మన్ చందమామ బాబు ఆధ్వర్యంలో రంగవల్లుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కృష్ణా జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు పాల్గొని విద్యార్థినిలు వేసిన అందమైన ఆకృతిలో రంగురంగుల ముగ్గులను తిలకించారు. ఈ సందర్భంగా ముగ్గులు ఒక అద్భుతమైన ప్రాచీన కళ అని నేటి తరానికి చిన్నతనం నుండి ముగ్గులు మన సంస్కృతి సాంప్రదాయాలు తల్లితండ్రులు ఉపాధ్యాయులు, తెలిసే విధంగా కృషి చేయాలన్నారు ఇలాంటి కార్యక్రమం నిర్వహించిన నిర్వాహకులకు అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ విద్యాశాఖ అధికారి బి. చంద్రశేఖర్ శ్రీనివాస్ సింగ్, ప్రధానోపాధ్యాయుడు బి. రామకృష్ణ వసంతరావు, జగ్గారావు, ముంతాజ్ బేగం, జి రమాదేవి, పాఠశాల ఉపాధ్యాయులు ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తెలుగు జాతి చరిత్ర శ్రీకాకుళం దేవస్థానముతో
# ముడిపడి ఉంది

**కృష్ణా బ్యూరో జనవరి 10సూర్య న్యూస్ :** తెలుగు జాతి చరిత్ర శ్రీకాకుళం దేవస్థానంతో ముడిపడి ఉందని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ అన్నారు. శుక్రవారం ఘంటసాల మండలం శ్రీకాకుళంలోని ప్రాచీన పుణ్యక్షేత్రం శ్రీకాకుళేశ్వర స్వామి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల అనువంశిక ధర్మకర్తలు, చల్లపల్లి జమిందారు మనుమడు శ్రీమంతు రాజా యార్లగడ్డ శివరామ ప్రసాద్ పర్యవేక్షణలో దేవాదాయ శాఖ డిప్యూటీ కమిషనర్, చల్లపల్లి ఎస్టేట్ దేవాలయాల ఈఓ దాసరి శ్రీరామ వరప్రసాద్ ఆధ్వర్యంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఉత్తర ద్వార దర్శన మహోత్సవం జరిగింది. ముఖ్య అతిథి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ తమ కుటుంబ సమేతంగా విచ్చేయగా వారికి డిప్యూటీ కమిషనర్, వేద పండితులు ఘనంగా స్వాగతం పలికారు. అనువంశిక ధర్మకర్తలైన చల్లపల్లి రాజ వంశీయులతో కలిసి ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ - విజయలక్ష్మి దంపతులు, నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ - సాయి సుప్రియ దంపతులు స్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని పూజలు జరిపించుకున్నారు. ఈ సందర్భంగా వారికి డిప్యూటీ కమిషనర్, వేద పండితులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా గరుడ వాహనంపై స్వామి వారి గ్రామోత్సవాన్ని ప్రారంభించారు. అనంతరం వేలాది భక్తులకు అన్నసమారాధన కార్యక్రమాన్ని, మజ్జిగ పంపిణీని ఎమ్మెల్యే ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రాజెక్టు కమిటీ చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మత్తి వెంకటేశ్వరరావు, ఘంటసాల డీసీ చైర్మన్ అయినంపూడి భానుప్రకాష్, టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరి బాబు - మాజీ ఎంపీపీ తుమ్మల వరలక్ష్మి దంపతులు, సీనియర్ నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్, సర్పంచ్ ముప్పనేని రవిప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు తాడికొండ వెంకటేశ్వరరావు (చిన్నా), జనసేన ఘంటసాల మండల అధ్యక్షులు రాజశేఖర్, కూటమి నాయకులు, భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రుల తొలి రాజధానిగా భాసిల్లిన శ్రీకాకుళ పుణ్యక్షేత్రాన్ని అనేక రాజవంశాల వారు సందర్శించి అభివృద్ధి చేశారన్నారు. శ్రీకృష్ణ దేవరాయలు స్వయంగా ఈ దేవస్థానంలో బస చేసి ఆంధ్ర మహా విష్ణువు కలలో ఇచ్చిన ఆదేశాల మేరకు ఆముక్త మాల్యద గ్రంథం రచించారని తెలిపారు. ఇంత గొప్ప క్షేత్రంలో వైకుంఠ ఏకాదశి వేడుకలకు ప్రతి ఏటా వేలాది మంది భక్తులు తరలిరావటం ఈ దేవస్థానం ఖ్యాతికి నిదర్శనం అన్నారు. భక్తుల కోసం విస్తృత ఏర్పాట్లు చేసిన దేవాదాయ శాఖ అధికారులను అభినందించారు.





## పాడిరైతుల సంక్షేమాభివృద్ధికి కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది

**పాడిరైతుల సంక్షేమాభివృద్ధికి కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందని మండలి బుద్ధ ప్రసాద్**

**కృష్ణా బ్యూరో జనవరి 10సూర్య న్యూస్ :** కోడూరు మండల పరిధిలోని హరిపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన మినీ గోకులం షెడ్లను ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు.గత వైసీపీ పరిపాలనలో గోకులం షెడ్లను పూర్తిగా విస్మరించిందన్నారు. గ్రామాల్లో పశుపోషణ, కోళ్లు, గొర్రెలు, మేకలు పెంపకానికి మెరుగైన వసతి కల్పిస్తూ, పెంపకందార్లను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన యువ నాయకులు మండలి వెంకట్రామ్, పిసి చైర్మన్ దేవనబోయిన వెంకటేశ్వరరావు, ఎంపీడీవో సుధా ప్రవీణ్, గ్రామ సర్పంచ్ వెర్రి పావని, స్థానిక పార్టీ నేతలు మర్రి గంగయ్య, కోట రాంబాబు, తాతా పోతురాజు, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



# పల్లంట్లలో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు







**దేవరపల్లి జనవరి 10 సూర్య న్యూస్** మండల పరిధిలో ని పల్లంట్ల గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి పర్వదినం సందర్భంగా విశేష పూజలు నిర్వహించి అనంతరం ఉత్తర ద్వారం గా భక్తులు దర్శించుకున్నారు ఆలయానికి శ్రీ గీత జ్ఞాన ప్రసార పీఠాధిపతులు శ్రీ శ్రీ శ్రీ సత్యానందగిరి స్వామి విచ్చేసి భక్తులకు ప్రవచన కార్యక్రమములో భాగంగా జీవాత్మకు పరమాత్మకు బేధం లేదు అని నిరూపించడమే' అద్వైత సిద్ధాంతము'మానవులను ఆవరించిన అజ్ఞానాన్ని తొలగిస్తే ప్రతి మానవుడు భగవంతుడే కాగలడు అని ఉపనిషత్తుల సారాంశం బోధించారు మరియు భజన కార్యక్రమం నిర్వహించినారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు బలుసు సత్యనారాయణ, విజయలక్ష్మి దంపతులు, నల్లమాటి నరేష్ కోటేశ్వరి దంపతులు, పిన్నమనేని వెంకటరత్నం దంపతులు, ర్యాలీ నరసింహారావు దంపతులు, గట్టు శ్రీదేవి, కొంపెల్లి హరే రాంబాబు దంపతులు, భజన సమాజం సభ్యులు, భక్తులు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

### భక్తులతో కిటకిటలాడిన....
# వేణుగోపాల స్వామి దేవాలయం

**పెదన జనవరి 10 సూర్యా న్యూస్ :** ముక్కోటి ఏకాదశి, వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా పెదన పట్టణంలో వేంచేసియున్న శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామిని భక్తులు శుక్రవారం తెల్లవారుజామునే ఉత్తర ద్వార దర్శనం కోసం బార్లు తీరి దర్శించుకున్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆలయాన్ని విద్యుద్దీపాలతో అలంకరించారు. ఆలయ ప్రాంగణం అంతా కూడా విద్యుత్ దీపాలతో దేదీప్యంగా వెలుగొంది. భక్తులకు అసౌకర్యా లు కలుగకుండా ఆలయ అభివృద్ధి కమిటీ ఏర్పాట్లు చేశారు. శ్రీ వేణుగోపాల స్వామి వారికి విశేషమైన పూజలను నిర్వహించారు. శ్రీ రుక్మిణి సత్యభామ సమిత శ్రీ వేణుగోపాల స్వామి వారి దేవస్థానంలో స్వామివారికి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. స్వామివారికి పల్లకి సేవ నిర్వహించారు. ఉత్తర ద్వార దర్శనార్థం వచ్చిన భక్తులు స్వామివారి తేరు ఊరేగింపులో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు అయ్యారు. ఉత్తర ద్వార దర్శనం దంపతులతో దర్శనం చేసుకున్నారు. అధిక సంఖ్యలో భక్తులు రావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది. పెదనకు చుట్టుప్రక్కల ప్రాంతాలలో ఉన్న భక్తులు కూడా స్వామివారి ఆలయానికి వచ్చి ఉత్తర ద్వార దర్శనం చేసుకున్నారు. వైష్ణవాలయం చుట్టుపక్కల గ్రామాలలో ఎక్కడా లేకపోవడం పెదన పట్టణంలోని గుడివాడ రోడ్ లో ఉన్న శ్రీ రుక్మిణి సత్యభామ సమిత శ్రీ వేణుగోపాల స్వామి వారి ఆలయానికి భక్తులు పోటెత్తారు. ముక్కోటి సందర్భంగా మూడు రోజులు పాటు ఉత్సవాలు చేయనున్నారు .శనివారం ఉదయం మహా సుదర్శన హోమం, సాయంత్రం సహస్ర దీపాలంకరణ, అర్చన, చతుర్వేద పారాయణం నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాల్లో భక్తులు పాల్గొనేందుకు తగిన ఏర్పాట్లను ఆలయ అభివృద్ధి కమిటీ చేపట్టింది. సుదర్శన హోమం చేయిపించుకునే భక్తులు 5000 రూపాయలు చెల్లించాలన్నారు. హొ మచ్ కావాల్సిన సామాగ్రి అంత ఆలయ ఆలయ కమిటీని అందజేస్తుందన్నారు.అలాగే ఆదివారం స్వామివారి గ్రామోత్సవం జరుగుతుందని భక్తులందరూ విరివిగా పాల్గొనాలని కోరారు.



# ఇళ్లు లేని పేదలకు ఇంటి స్థలాలు,పట్టాలు ఇవ్వాలి

### వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్

**ఆలూరు జనవరి 10 సూర్య న్యూస్ :** భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్ అండ్ బి అతిథి గృహం నుండి తాహసిల్దార్ కార్యాలయం వరకు ధర్నా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆవుల శేఖర్ మాట్లాడుతూ. గత వైసిపి ప్రభుత్వం హయాంలో పేదలకు గ్రామాల్లో ఒకటిన్నర సెంట్లు, పట్టణాల్లో ఒక్క సెంటు చొప్పున ఇళ్ల స్థలలకు పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. ఆయా ఇళ్ల స్థలాలు పట్టణాలకు దూరంగా, నివాసయోగ్యంకాని ప్రాంతాలలో కేటాయించడం జరిగిందని, గత ప్రభుత్వం ఇచ్చే ఒక్క సెంటు స్థలం పేదల నివాసానికి ఏమాత్రం సరిపోదని, భారత కమ్యూనిస్టు పార్టీ, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆనాడే వైసిపి ప్రభుత్వానికి చెప్పినప్పటికీ బేఖాతరు చేస్తూ నాటి ప్రభుత్వం మొండిగా ముందుకెళ్లిందని తెలిపారు. ఆనాటి లెక్కలతో 32 లక్షల మందికి ఇళ్లపట్టాలు యిచ్చినప్పటికీ పేదలు ఆ స్థలాలపట్ల సుముఖత చూపలేదన్నారు. పైగా ఇంటి నిర్మాణానికి ఇచ్చే ఆర్థిక సహాయం కూడా కేవలం ఒక లక్ష 80 వేల రూపాయలు ప్రకటించడం జరిగింది అన్నారు, ఆ ఆర్థిక సహాయంతో పునాదులు కూడా పూర్తిచేయలేమని పేదలెవ్వరూ కూడా ఇంటి నిర్మాణం చేపట్టలేదన్నారు. చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చాక జగనన్న ఇచ్చిన ఒక సెంటు స్థలం బాత్రూం కట్టుకుంటేగాని చాలదని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి 8నెలలు గడిచిపోయినప్పటికి ఏ ఒక్కరికి కూడా ఇంటి స్థలం ఇవ్వలేదని అన్నారు. కోనేరు రంగారావు భూ కమిటీ సిఫారసులను అమలు చేసి భూమిలేని పేదలకు రెండు ఎకరాల భూమి ఇచ్చి వలసలను నివారించవచ్చని అన్నారు. గ్రామాల్లో ఇల్లు లేని పేదలకు మూడు ఇంటి స్థలం ఇవ్వాలని, పట్టణ ప్రాంతంలో రెండు సెంట్లు ఎన్నికల హామీలను నిలబెట్టుకోవాలి. ఇంటి నిర్మాణం ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలి, ఇప్పటికే ప్రభుత్వ భూములలో ఇల్లు నిర్మించుకొని నివాసముంటున్న పేదలకు పట్టాలు ఇవ్వాలి. జిల్లాలో బంజార భూములు గిరిజనులకు పంచాలి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూపేష్ మాట్లాడుతూ ఆలూరు పట్టణం సిద్దేశ్వర కాలనీలో నివాసం ఉంటున్న పేదలు వేసుకున్న గుడిసెలు కు పట్టాలు మంజూరు చేసి సిసి రోడ్లు డ్రైనేజీ విద్యుత్ దీపాలు ఇంటింటికి మంచినీటి కొళాయి ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చలదన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి రామాంజనేయులు, వ్యవసాయ కార్మిక సంఘం తాలూకా కార్యదర్శి రంగన్న, రైతు సంఘం అధ్యక్షులు చాపల గోపాల్, సిద్దేశ్వర కాలనీ శాఖ కార్యదర్శి సిద్ధి లింగ, ఎస్ఎస్ భాష, రాజు, ఉల్లిగప్ప, నరసింహులు, మారెప్ప, ఖాదర్, నాసిర్, ఉస్మాన, వనూరు స్వామి, లక్ష్మి తులసమ్మ, జయలక్ష్మి, ప్రభావతి, తదితరులు పాల్గొన్నారు.




### హెల్త్ క్యాంపు ను ప్రారంభించిన
# ఎమ్మెల్యే కోరం కనుకయ్య

**మహబూబాబాద్ జనవరి 10 సూర్య న్యూస్:** సమాజంలో ప్రజలు ఆయురారోగ్యాలతో ఉంటేనే సమాజాభివృద్ధికి దోహద పడుతుందని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం గంధంపల్లి పంచాయతీ పరిధిలో వేణిగళ్ళ జగ్గయ్య ఫంక్షన్ హాలు లో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్ నాయక్ ఆధ్వర్యంలో ఒక్కరోజు హెల్త్ క్యాంపు కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొని మల్టీ స్పెషాలిటీ డాక్టర్ లు బాలునాయక్ , హేమంత్, ఫయాజ్ ,ప్రతీప్ రెడ్డి, అద్వర్యంలో మెగా హెల్త్ క్యాంపులో వైద్యుల చేత ఎమ్మెల్యే, గ్రామ ప్రజలు తమ ఆరోగ్య పరీక్షలను పరీక్షించుకున్నారు.వ్యాధి బాధితులకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారుఅనంతరం మండలంలోని కళ్యాణ లక్ష్మి చెక్కులను బాధితులకు అందజేశారు.అదేవిధంగా గంధంపల్లి పంచాయతీ కి చెందిన ఇతర పార్టీల నుండి వచ్చిన నాయకులకు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బి.విజయ, సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి, సీతారాం రెడ్డి,సుధాకర్ రెడ్డి, వెంకటపతి,నరసయ్య,శ్రీనివాస్ రెడ్డి, రామచంద్రయ్య,రాంబాబు, సురేష్, నాయకురాలు గుర్రం అన్నపూర్ణ , హెల్త్ క్యాంపు ల్యాబ్ టెక్నీషియన్ లు నవదీప్,సాయి, స్టాఫ్ నర్సులు కృష్ణ వేణి,సంధ్య,నరేష్,అఖిల నరేష్,కరిష్మా,తదితరులు పాల్గొన్నారు.




### శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవస్థానంలో...
# అంగరంగ వైభవంగా వైకుంఠ ఏకాదశి మహా వైభవం

**గుంతకల్లు జనవరి 10 సూర్య న్యూస్ :** శ్రీ లక్ష్మీనారాయణ స్వామి రాతి దేవస్థానం నందు ముక్కోటి వైకుంఠ ఏకాదశి మహా వైభవంగా విద్యుత్ కాంతులతో పూల అలంకరణతో హైదరాబాద్ దీక్షిత్ సుబ్రహ్మణ్యం భక్తిగానులహరి ప్రవచనాలు సాంస్కృత కార్యక్రమాలలో కన్నుల పండుగగా భక్తులకు వీనుల విందుగా రాత్రి 12 గం నుండి ఉ 5 గం వరకు సకల దేవాను దేవతలు స్వామి అమ్మవారిని దర్శించు మోక్ష ద్వారం మహా వైభవంగా అర్చకుల పూజలతో భజన బృందాల సభ్యులు భక్తుల హరినామ కీర్తనల తో ఉత్తర ద్వారం తెరవబడినది ఉదయం భక్తులకు గడప దర్శనం ఏర్పాటు చేయడం జరిగింది. ఉదయం 5:30 నుండి భక్తుల ఉత్తర ద్వారా దర్శనం ఏడు నాగుల పడగలతో కలియుగ దైవం మహావిష్ణువు మహాలక్ష్మి కొలువైన శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దివ్య దర్శనం వేలాది మంది భక్తులు విఐపి రాజకీయ నాయకులు, అధికారులు ప్రజలకు వైభవంగా స్వామి అమ్మవారి దర్శన భాగ్యం కలగడం వచ్చిన ప్రతి భక్తులు ఇలాంటి స్వామి అమ్మవార్ల విగ్రహాలు ఎక్కడ చూడలేదని మా ఆనందాని సంతోషాలకు మా జన్మ ధన్యమంటూ మాకు మీ నుండి ఇంతటి భాగ్యం కలిగిందంటూ మీరు నిత్య చిరంజీవులుగా తలారి శకుంతలమ్మ పరశురాముడు దంపతులు ఉంటారని పెద్దలు దీవెనలు ఇస్తూ ఆలయ





అర్చకులు నందకిషోర్ స్వామి, రాకేష్ స్వామి ,చెన్న కేశవ స్వామి ఉదయం నుండి క్రమ పద్ధతిగా క్యూలైన్లలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం చాలా సంతోషం అన్నారు. విగ్రహ ప్రతిష్ట పది నెలల కాలంలోనే ఎంత అపురూపంగా దేవాలయం వెలగొందుతుంది అంటే నిజంగా సాక్షాత్తు శ్రీ లక్ష్మీనారాయణ కొనవైన స్థానం కావున నిత్య అన్న ప్రసాద వితరణ కానీ ఆలయంలో పూజలు కానీ భక్తులు అనుకున్న కోరికలన్నీ నెరవేరుచున్నాయి అంటే ఇదంతా భగవంతుని నిజ స్వరూపమే అని అన్నారు.వేలాది మంది భక్తులు ప్రజలు స్వామివారి దేవస్థానం పోవచ్చు స్వామివారి దర్శించి స్వామి వారి ఆశీస్సులు పొందినందుకు వారికి గరుడ సేవ సత్య జనార్ధన్ మంజు వారి మిత్రబృందానికి లక్ష్మీనారాయణ స్వామి ఆలయ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు శంకరప్ప ,మురారి , ట్రస్ట్ సభ్యులు, మహిళలు అన్నప్రసాద వితరణ సేవాసమితి కమిటీ సభ్యులకు ముక్కోటి వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేస్తూ అందరూ బాగుండాలి అది చూసి మనమా నందించాలి అన్నారు.గుంతకల్లు నియోజకవర్గం ఎమ్మెల్యే సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి, తలారి మస్తా నప్ప, కృపాకర్, న్యాయవాది కృష్ణారెడ్డి ,ఆనంద్ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### ఆలస్యంగా పల్లెల్లో మొదలైన....
# సంక్రాంతి పండుగ వాతావరణం

**ఉమ్మడి పశ్చిమగోదావరి బ్యూరో జనవరి 10 సూర్య న్యూస్** భీమడోలు మండలంలోని పల్లెలో సంక్రాంతి పండుగ వాతావరణం కనిపిస్తుంది. సాధారణంగా సంక్రాంతి అంటే కోడిపందాలు మాత్రమే సంప్రదాయం కాదు. ఎన్నో సంచార జాతులకు ఆదాయం ఇచ్చే పెద్ద పండుగ. కొన్నేళ్ల క్రితం సంక్రాంతి నెల పట్టగానే బుడబుక్కల వాళ్లు, జంగాలు, గంగిరెద్దు వాళ్ళు, హరిదాసులు, పగటివేషగాళ్ళు ఊరంతా తిరుగుతూ తమ వేషభాషలతో, హావ భావాలతో పల్లె ప్రజలను మెప్పిస్తూ, నవ్విస్తూ, భయపెడుతూ ప్రజలు మన్ననలు పొందేవారు. పండగ రోజుల్లో గ్రామస్తులు ఇచ్చే బహుమతులు, వస్త్రాలు, ధాన్యం, పిండి వంటలు తీసుకొని గ్రామం సుఖశాంతులతో వర్ధిల్లాలి అని దీవించి వెళ్లేవారు. కానీ నేటి ఆధునిక కాలంలో చాలామంది విద్యను అభ్యసించి సాంప్రదాయ కులవృత్తులకు స్వస్తి పలికి గౌరవమైన జీవితాలను సాగిస్తున్నారు. ఇంకా కొంతమంది తమ కులవృత్తులను కొనసాగిస్తూ పల్లెల్లో యాచిస్తున్నారు. అందులో భాగంగా సంపద పెద్దిరాజు కుమారుడు, సంపద లక్ష్మీనారాయణ తన సోదరులతో కలిసి గ్రామాల్లో పగటి వేషాలు వేస్తూ అలరిస్తున్నాడు. పాఠశాలకు సెలవులు ఇవ్వడంలో పిల్లలు వారి వెనక కేరింతలు కొడుతూ ఆనందంగా పల్లెల్లో సందడి చేస్తున్నారు.దీంతో వీధుల్లో పండగ వాతావరణం సంతరించుకుంది.



### రోటర్ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో విద్యార్థుల కోసం
# పార్కింగ్ రేకుల షెడ్డు నిర్మాణం





**తిరుపతి/ నాయుడుపేట జనవరి 10సూర్య న్యూస్** బెస్ట్ రన్నర్స్ ఆర్గనైజేషన్ యూఎస్ఏ వారి ఆర్థిక సహకారముతో మునగాల కృష్ణ ప్రసాద్ సహాయంతో రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు విద్యార్థుల కోసం పార్కింగ్ రేకుల షెడ్డు నిర్మించడం జరిగింది. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ జయరాజ గోపాల్, సెక్రెటరీ రామమో హన్, మునగాల కృష్ణారావు, ముని గిరిష్ , స్యమ్ సుందర్ రావు మరియు క్లబ్ సభ్యులతో రేకుల షెడ్డుని ప్రారంభించి విద్యార్థులకు అందుబాటు లోకి తీసుకు రావడం జరిగింది. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ జయరాజ్ గోపాల్ మాట్లాడుతూ మా రోటరీ క్లబ్ తరఫున అనేక సేవా కార్యక్రమాలు చేశామని ఆ సేవా కార్యక్రమం అతి ప్రధానమైనది విద్య, వైద్యం, ఒంటరి మహిళ ఆర్థిక అభివృద్ధి, ప్రధానంగా సేవా కార్యక్రమం చేస్తున్నామని ఈ సేవా కార్యక్రమం నిరంతరం కొనసాగుతుందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ , విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### కాల్వ విస్తరణ పనులు
# త్వరగా చేపట్టాలి: సిపిఎం

**దేవనకొండ జనవరి 10 సూర్య న్యూస్:** హంద్రీనీవా సుజల స్రవంతి ప్రధాన కాలువకు ప్రభుత్వం లైనింగ్ ఏర్పాటు చేయాలన్న నిర్ణయం సరైంది కాదని హంద్రీ నీవా విస్తరణ పనులు పూర్తి తర్వాతే ఇతర కార్యక్రమాలు చేపట్టాలని సిపిఎం జిల్లా నాయకులు బి వీర శేఖర్ డిమాండ్ చేశారు . స్థానిక తాసిల్దార్ కు హంద్రీనీవా కు సంబంధించి లైనింగ్ ఏర్పాటుపై సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హంద్రీనీవా నుండి కుప్పం వరకు నీళ్లు తీసుకోవాలనే నిర్ణయం మంచిదేనని అయితే హంద్రీనీవా ప్రధాన కాలువ విస్తరణ పూర్తి చేయడం అదేవిధంగా హంద్రీనీవా సామర్థ్యాన్ని కూడా పెంచాలని వారు డిమాండ్ చేశారు. నీటి వినియోగం మరికొన్ని ప్రాంతాలకు విస్తరించాలన్నప్పుడు హంద్రీనీవా సామర్థ్యాన్ని కూడా పెంచాలని అప్పుడే అందరికీ సాగునీరు తాగునీరు వచ్చేటువంటి అవకాశం ఉందని వారి పేర్కొన్నారు ప్రస్తుతమున్న 40 టీఎంసీల సామర్థ్యాన్ని 100 టీఎంసీలకు పెంచాలని వారు డిమాండ్ చేశారు .లేకుంటే ప్రజల నుండి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని ప్రభుత్వం దీని గమనించాలని కోరారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల కమిటీ సభ్యులు అశోక్ భాష, సీఐటీయూ సీనియర్ నాయకులు నాగేష్ నాగేంద్ర, రంగన్న ,రామాంజనేయులు హనుమంతు తుపాను రైతులు పాల్గొన్నారు.



# కృషి పట్టుదలతో ఏదైనా సాధించవచ్చు

### పట్టుదల కృషితో ఏదైనా సాధించవచ్చని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ విద్యార్థులకు స్ఫూర్తినిచ్చారు

**కృష్ణా బ్యూరో జనవరి 10సూర్య న్యూస్ :** వీర్నాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్థానిక హిందూ కళాశాల గ్రౌండ్స్ లో సంక్రాంతి స్టెమ్ క్రీడల పోటీలు- 2025 కార్య క్రమంలో గురువారం జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, ఆర్టీసీ చైర్మన్ కొనకళ్ళ నారాయణరావు, పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా హ్యారీ పోటర్ నవల రచయిత్రి తన జీవితంలో పేదరికంలో జీవిస్తూ ఏ విధంగా గొప్ప రచయిత్రిగా పేరుగాంచిందో ఆమె విద్యార్థులకు స్ఫూర్తిగా వివరించారు జీవిత కథను విద్యార్థులకు వివరించి వారిలో స్ఫూర్తిని నింపారు. జీవితంలో పట్టుదల కృషితో ఏదైనా సాధించవచ్చునే సందేశాన్నిచ్చారు. జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు విద్యతోపాటు వ్యాసరచన క్విజ్ వక్తృత్వ పోటీల వంటి జ్ఞాన సమపార్జన కార్యక్రమాల్లో పాల్గొనేలా ప్రోత్సహించాలని సూచించారు. రాజు ఆ రాజ్యంలోనే పూజ్యుడట, పండితుడు సర్వత్ర పూజ్యుడట అనే నానుడి ఉందని, జ్ఞాన సంపన్నులు ప్రపంచమంతా కీర్తించబడతారని, కావున జ్ఞాన సముపార్జన కోసం కృషి చేయాలని విద్యార్థులకు సూచించారు. తొలుత వీర్నాల ఫౌండేషన్ వ్యవస్థాపకులు బాలాజీ వీర్నాల సంస్థ కార్యకలాపాలు వివరించారు.6 నుండి 8 తరగతుల విద్యార్థులకు, 9, 10 తరగతుల విద్యార్థులకు, ఇంటర్ విద్యార్థులకువ్యాసరచన, క్విజ్, డిబేట్, చదరంగం, గణిత ఒలంపియాడ్ లో నిర్వహించిన పోటీలలో విజేతలకు మెడల్, మెమెంటో, నగదు బహుమతులు అందజేశారు.




# కోడిపందాల బరులు సిద్ధం చేస్తున్న పందిప్పు రాయుళ్లు...!







**కృష్ణా బ్యూరో జనవరి 10సూర్య న్యూస్ :** ఒక ప్రక్కన జిల్లా ఉన్నతాధికారులు సంక్రాంతిని పురస్కరించుకొని ఎక్కడ కోడి పందాలు నిర్వహించరాదని ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని అధికారుల హెచ్చరికలను దిక్కరించి ఎక్కడైనా కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరిస్తుంటే మరో ప్రక్కన కోడిపందాల నిర్వాకులు కోడి పందాలు నిర్వహిం చేందుకు బరులు సిద్ధం చేస్తున్నారు. పెడన పాల్లోటి స్కూల్ వెనుక గూడూరు, తోటమూల, కొంకేపూడి, నందమూరు మడక, అనంతరాయిపేట, పెందురు, యల కూరు, గ్రామాలలో కోడిపందాలు నిర్వహించేందుకు సిద్ధమవుతున్నారు. ఆయా ప్రాంతాలలో బరులు సిద్ధం చేయడంలో పందెపు రాయుళ్లు నిమగ్నమై ఉన్నారు. కానీ ఇంత జరుగుతున్న అటువైపు అధికార యంత్రాంగం కన్నెత్తి చూడకపోవడం గమనార్హం ఇప్పుడే అటువైపు చూడటం లేదు అంటే సంక్రాంతిని పురస్కరించుకుని మూడు రోజులు పెద్ద ఎత్తున కోడిపందాలు నిర్వహించే ప్రయ త్నం చేసిన ఎవరు పట్టించుకోరు.అని ఆరోపణలు వెలువడు తున్నాయి.ప్రతి సంవత్సరం ఇలానే హడావుడి చేయడం ఆఖరికి రాజకీయ పలుకుబడులకు లొంగి చేతులెత్తేయడం ఆఖరికి కోడిపందాలు ఎక్కడ తక్కడే పెద్ద ఎత్తున నిర్వహించడం సంవత్సరాల తరబడి నుండి చూస్తూనే ఉంటున్నాం. ఇప్పుడు అధికార యంత్రాలను ఎలా స్పందిస్తుందో వేచి చూద్దాం.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



**జగ్గయ్యపేట జనవరి10 సూర్య న్యూస్** జాతీయ రహదారిపై మండలంలోని అనుమంచిపల్లి వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి డివైడర్ ను ఢీకొన్న ఘటనలో వత్సవాయి మండలం మంగోళ్ళు గ్రామానికి చెందిన గుంజా మహేష్(33) మృతి చెందాడు.అదే బైక్ పై ప్రయాణం చేస్తున్న మరో ఇద్దరు గాయపడ్డారు బైక్ కోదాడ నుండి జగ్గయ్యపేట వైపు వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగింది.గాయపడిన వారిని జగ్గయ్యపేట ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

## రవీంద్ర పబ్లిక్ స్కూల్లో ముందస్తు

# సంక్రాంతి సంబరాలు



**అశ్వాపురం జనవరి 10 సూర్య న్యూస్:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని రవీంద్ర పబ్లిక్ స్కూల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు వేడుకగా నిర్వహించారు. ఇందులో భాగంగా విద్యార్థినిలు భోగి మంటలు, రంగవల్లిలు వేసి వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు దొడ్డ రమేష్ మాట్లాడుతూ భవిష్యత్తు తరాల వారికి మన కట్టుబాట్లు సంప్రదాయాలు ఆదర్శంగా ఉండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హత్యాయత్నం కేసులో..నలుగురు

# ముద్దాయిల అరెస్టు

**శ్రీ సత్యసాయి బ్యూరో జనవరి 10 సూర్య న్యూస్** ఓ వ్యక్తిని హత్య చేసేందుకు ప్రయత్నించిన కేసులో నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపినట్లు



హిందూపురం ఇంచార్జ్ డిఎస్పి వెంకటేశ్వర్లు ,డిఎస్పి , రూరల్ సిఐ ఆంజనేయులు తో కలిసి శుక్రవారం విలేకరుల సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. కేసు వివరాలు. హిందూపురం టౌన్, ముదిరెడ్డి పల్లి గ్రామానికి చెందిన నారాయణరెడ్డి, వయస్సు 32 సం. లు తండ్రి చంద్రశేఖర్ రెడ్డి అను వ్యక్తి గతములో సుమారు 4 సం. ల పాటు ముద్దిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన చీరలను పాలిష్ చేసి సరపరా చేయు బాలకృష్ణ అను వ్యక్తి దగ్గర డ్రైవర్ గా పని చేసి, సుమారు 4 నెలల క్రితము వారి మధ్య డబ్బుల విషయంలో మనస్పర్ధలు ఏర్పడి నారాయణరెడ్డి అతని వద్ద పని మానివేసి సొంతంగా ఆటో పెట్టుకొని తానే కస్టమర్ ల దగ్గరి నుండి చీరలను తీసుకొని వాటిని యెలహంక నందు పాలిష్ చేయించి ముద్దిరెడ్డిపల్లి, ధర్మవరం లకు సరపరా చేస్తూ ఉండేవాడు. అంతటా నారాయణరెడ్డి సొంతంగా ఆటో పెట్టుకోవడం వలన బాలకృష్ణ కు బాగా నష్టం రావడమే కాకుండా ఈ మధ్య కాలములో సరి అయిన బిల్లులు లేకుండా చీరలను సరపరా చేస్తున్న బాలకృష్ణ యొక్క వాహనాలను %+ు% అధికారులు పట్టుకొని ఫైన్ వేయడం వలన బాలకృష్ణ బాగా నష్ట పోయినాడు,అప్పటి నుండి బాలకృష్ణ సదరు నారాయణరెడ్డి పై కక్ష పెంచుకొని ఎలాగైనా అతనిని అంతం చేయాలని తనకు మరియు నారాయణరెడ్డి ఇద్దరికీ పరిచయం ఉన్న మరియు బాలకృష్ణ వద్ద పని చేసే హిందూపురము టౌన్, శాంతి నగర్ కు చెందిన ఫక్రుద్దీన్, అను వ్యక్తి ద్వారా అతని స్నేహితులు కర్ణాటక రాష్ట్రం, గౌరిబిదనూర్ టౌన్ కు చెందిన ముబారక్, ఫరూక్,లను కలిసి నారాయణరెడ్డిని చంపడానికి 5 లక్షల రూపాయలు కాంట్రాక్టు మాట్లాడినాడు. ఈ మేరకు సదరు వారు రెండు సార్లు గౌరిబిదనూర్ వద్ద, నారాయణరెడ్డి ఇంటి సమీపంలో అతనిని చంపడానికి ప్రయత్నం చేయగా నారాయణరెడ్డి వారికి కనపడలేదు. అంతటా 07.01.2025 వ తేది హిందూపురము టౌన్ నందు ఇజ్తెమా జరుగుతున్న సందర్భంగా సదరు నారాయణరెడ్డి వద్ద డ్రైవర్ గా పని చేసే తౌసిఫ్ పనికి రానందున నారాయణరెడ్డి ఒక్కడే సొంతంగా డ్రైవింగ్ చేసుకుంటూ చీరల తీసుకొని ధర్మవరం అక్కడి నుండి బెంగళూరు కు పోయిన విషయం తెలుసుకున్న ఫక్రుద్దీన్ ఏ చోటు తన స్నేహితులకు ఫోన్ చేసి హిందూపురము పిలిపించుకొని నారాయణరెడ్డి కి ఫోన్ చేసి తన స్నేహితులు వచ్చినారు అందరం కలిసి మందు తాగుదాము కర్ణాటక నుండి మందు తీసుకొని రా, దారిలో కలుద్దాము అని చెప్పి 08.01.2025 అర్ధరాత్రి 1.00 %ూవీ% గంటలకు చీరలను తీసుకొని బెంగళూరు నుండి ముద్దిరెడ్డిపల్లి గ్రామానికి వస్తున్న నారాయణరెడ్డిని పూలకుంట లోటస్ స్కూల్ సమీపంలో గల లక్ష్మి నరసింహ స్వామి గుడి వద్ద సదరు ఫక్రుద్దీన్, తన స్నేహితులు ముబారక్, ఫరూక్,టిప్టూర్ కు చెందిన సైఫుల్లా, ఉమర్ లు కలిసి అందరూ కలిసి పూలకుంట చెరువు కట్టపై నారాయణరెడ్డి, తెచ్చిన మందు తాగి,తరువాత వారి ప్లాన్ లో బాగంగా అయిదుగురు నారాయణరెడ్డి ని గట్టిగా పట్టుకొని గొంతుపై బలంగా కత్తితో పొడిచి నారాయణరెడ్డికి రక్తం ఎక్కువగా కారి అక్కడే పడిపోవడం వలన వారు నారాయణరెడ్డి, చనిపోయినాడు అని భావించి అక్కడి నుండి వెళ్ళిపోయినారు. కానీ నారాయణరెడ్డి,తెల్లవారుఝామున కొత్తిమీర తీసుకొని హిందూపురము మార్కెట్ కు పోతున్న ఆటో వారి సహాయంతో హిందూపురము ప్రభుత్వ ఆసుపత్రి నందు అడ్మిట్ అయినాడు. ఆ తరువాత హిందూపురము ప్రభుత్వ ఆసుపత్రి వారు మెరుగైన చికిత్స కోసము బెంగళూరు బాప్టిస్ట్ ఆసుపత్రికి రెఫర్ చేయగా ప్రస్తుతం నారాయణరెడ్డి బాప్టిస్ట్ ఆసుపత్రి ఐసీయూ నందు చికిత్స తీసుకుంటూ ఉన్నాడు,అరెస్టు వివరాలు.10.01.2025 వ తేది మధ్యాహ్నం హిందూపురము టౌన్ రావడానికి తూమకుంట చెక్ పోస్ట్ వద్ద వేచి ఉన్న సదరు నలుగురు ముద్దాయిలను హిందూపురము రూరల్ ఇన్స్పెక్టర్ సీ .ఆంజనేయులు,వారి సిబ్బందితో పాటు అరెస్ట్ చేయడమైనది. మిగిలిన ఇద్దరు ముద్దాయిలు టిప్టూర్ కు చెందిన సైఫుల్లా, ఉమర్ ల సమాచారం తెలియరావాల్సి ఉన్నది. అంతటా ముద్దాయిల వద్ద నుండి నేరానికి ఉపయోగించిన హొండా డియో స్కూటీ ని, బాలకృష్ణ అడ్వాన్స్ గా ఇచ్చిన డబ్బుల్లో వారు వాడుకోగా మిగిలిన 1 లక్ష 50 వేల రూపాయలు డబ్బులను మరియు నేరానికి ఉపయోగించిన కత్తిని సీజ్ చేయడమైనది. అరెస్ట్ కాబడిన ముద్దాయిల వివరాలు,దాసరి బాలకృష్ణ , వయస్సు: 38 సంవత్సరాలు %ూ/శీ% వెంకటరాముడు, ఏసియన్ సిల్క్స్ ఎదురుగా, అరవింద్ నగర్, ముద్దిరెడ్డిపల్లి గ్రామము, హిందూపురము టౌన్,పటాన్ ఫక్రుద్దీన్ వయస్సు 25 సంవత్సరాలు %ూ/శీ% అమీర్ బాషా, శాంతి నగర్, హిందూపురం టౌన్.ఎం .ముబారక్, వయస్సు 32 సం. లు తండ్రి మస్తాన్ సాబ్, టిప్పు నగర్ సెకండ్ క్రాస్ గౌరిబిదనూర్ టౌన్, కర్ణాటక రాష్ట్రం,మహమ్మద్ ఫరూక్ వయస్సు 23 సం. లు తండ్రి మహబూబ్ బాషా, అహమ్మద్ నగర్, గౌరిబిదనూర్ టౌన్, కర్ణాటక రాష్ట్రం అరెస్ట్ కావాల్సిన ముద్దాయిల వివరాలు.కర్ణాటక రాష్ట్రం,టిప్టూర్ కు చెందిన సైఫుల్లా మరియు ఉమర్.సీజ్ చేసిన పరికరాలు కత్తి,డబ్బులు ఒక హొండా డియో స్కూటీ,4 మొబైల్ ఫోన్స్ హత్య కేసును 24 గంటల లోగా చేదించిన హిందూపురం ఇంచార్జ్ డి.ఎస్.పి వై .వెంకటేశ్వర్లు, హిందూపురం రూరల్ యుపిఎస్ సీఐ శ్రీ ఆంజనేయులు, హిందూపురము రూరల్ సర్కిల్ సీఐ జనార్ధన్, లేపాక్షి ఎస్ఐ నరేంద్ర, అలాగే పోలీసు సిబ్బందిని శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ వి.రత్న ఈ సందర్భంగా అభినందించారు.

# మాజీ సీఎం వైఎస్ జగన్ సమీప బంధువు వైఎస్ అభిషేక్ రెడ్డి మృతి



**పులివెందుల జనవరి10 సూర్య న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సమీప బంధువు, వైఎస్ ప్రకాష్ రెడ్డి మనుమడు వైఎస్ అభిషేక్ రెడ్డి అనారోగ్య కారణంగా మృతి చెందారు. ఆయన అనారోగ్య సమస్యలతో హైదరాబాద్ లోని ఏఐజి హాస్పిటల్లో గత కొన్ని నెలలుగా చికిత్స పొందుతూ ఉన్నారు. ప్రస్తుతం వైఎస్ఆర్సీపీ వైద్య విభాగ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్న అభిషేక్ రెడ్డి 2024 సార్వత్రిక ఎన్నికల్లో లింగాల మండలం మండల వైసీపీ ఇన్చార్జ్ గా ఎన్నికల ప్రచారంలో చురుగ్గా పనిచేశారు. ఎన్నికల తర్వాత అనారోగ్యంతో హాస్పిటల్లో చికిత్స పొందుతూ శుక్రవారం తుది శ్వాస విడిచారు. యువనేత పార్టీలో తనదైన శైలిలో ముందుకు దూసుకుపోతున్న వైయస్ అభిషేక్ రెడ్డి మరణించడంతో వైఎస్ఆర్ కుటుంబం తో పాటు, వైసీపీ శ్రేణుల్లో విషాద ఛాయాలు అలుముకున్నాయి. శనివారం ఉదయం నుంచి ప్రజలు, అభిమానుల సందర్శనార్థం వైఎస్ అభిషేక్ రెడ్డి పార్థివ దేహం ఆయన స్వగృహం నందు ఉంచబడునని. తదుపరి మధ్యాహ్నం 03:00 గంటలకు స్థానిక లయోలా కాలేజి రోడ్డు నందు ఉన్న వైఎస్సార్ సమాధుల తోట యందు అంత్యక్రియలు నిర్వహించడం జరుగుతుందని వైయస్ కుటుంబ సభ్యులు తెలిపారు.

## గమ్యం పాఠశాలలో...

# సంక్రాంతి సంబరాలు

**పెదపూడి జనవరి 10 సూర్య న్యూస్:** కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం గొల్లల మామిడాడ గమ్యం ఇంగ్లిష్ మిడియం పాఠశాలలో సంక్రాంతి పండుగను ఆహ్లాదకరంగా





నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ఆవరణలో రంగోలీ పోటీలు నిర్వహించారు. విద్యార్థులు సృజనా త్మకతతో రంగురంగుల ముగ్గులు వేసి పండుగ వాతావరణాన్ని ప్రతిబిం బించారు. అనంతరం, విజేతలకు బహుమతులను, అలాగే పోటీల్లో పాల్గొన్న ప్రతీ ఒక్కరికీ ప్రోత్సాహక బహుమతులను పంపిణీ చేశారు. ఈ బహుమతులను స్కూల్ కరస్పాండెంట్ కర్రిశివరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా శివరెడ్డి మాట్లాడుతూ, "ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడమే కాకుండా సంప్రదాయాలను కాపాడేందుకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొన్నారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమం విజయవంతంగా పూర్తయినందుకు అందరూ హర్షం వ్యక్తం చేశారు.

# ఘనంగా కొఠాయి ఉత్సవం



**జగ్గయ్యపేట జనవరి10 సూర్య న్యూస్** ముక్కోటి ఏకాదశి పండుగ సందర్భంగా జగ్గయ్యపేట పట్టణం లోని వినాయకుడి గుడి వద్ద కొఠాయి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. పలు వైష్ణవాల యాలకు, శివాలయాలకు చెందిన ఉత్సవ మూర్తులు ఒకే చోట భక్తులకు దర్శనమిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీరాం బద్రినారాయణరావు,ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ టతాతయ్యఉ,,మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రరావు,మున్సిపల్ మాజీ చైర్మన్ శ్రీరాం సుబ్బారావు విచ్చేసి స్వామివార్లను దర్శించుకున్నారు.

## సహకార ఉద్యోగులకు జీవో నెంబర్ 36 పే స్కెల్

# అమలు చేయాలి

**2019 ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్**





**కాకినాడ బ్యూరో జనవరి 10సూర్య న్యూస్** సహకారరంగ ఉద్యోగుల సంఘం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కాకినాడ డీసీసీబి బ్యాంకు వద్ద ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాల ఉద్యోగులు ఆందోళన నిర్వహించారు. జీవో నెంబర్ 36 ప్రకారం పే స్కేల్ అందరికీ అమలు చేయాలని 2019 తర్వాత చేరిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ సీఈఓ ఆర్.వి.నరసింహారావు కి వినతిపత్రం అందించారు. అనంతరం నాగమల్లితోట జంక్షన్ వద్ద మనోహరం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షుడు తోట వెంకటరామయ్య, రాష్ట్ర కోశాధికారి పెంకే సత్యనారాయణ, కాకినాడ జిల్లా అధ్యక్షుడు కే ఆదినారాయణ, కోనసీమ జిల్లా అధ్యక్షుడు యర్రంశెట్టి రామచంద్రరావు, తూర్పు గోదావరి జిల్లా అధ్యక్షుడు కే వి వి సత్యనారాయణ, జి ఓ నెంబర్ 36 ప్రకారం వేతన సవరణ వెంటనే చెయ్యాలని ఉద్యోగుల వయోపరిమితి 62 సం లు పెంచాలని 2019 తరువాత నియమించిన ఉద్యోగులను కొనసాగించాలని వారికి మెడికల్ ఇన్స్యూరెన్స్ వర్తింప చెయ్యాలని గ్రాట్యుటీ చట్టప్రకారం చెల్లించాలని కంప్యూటరీకరణలో ఇబ్బందులు పనివత్తిడి తగ్గించాలని డిఎల్ఎస్ఎఫ్ ఏర్పాటు చెయ్యాలనే తదితర డిమాండ్లపై రాష్ట్ర వ్యాప్తధర్నా చెయ్యడం జరిగుతుందని తెలిపారు. ఈ కార్యక్తమంలో ఎస్ నరసరాజు, జి.అప్పలరాజు, మేడిచర్ల రామలింగేశ్వర రావు, కుంపట్ల అయ్యప్ప నాయుడు, మట్టపర్తి లో ఉద్యోగులు పాల్గోన్నారు.

# రక్తదానం చేసి ప్రాణదాతలు కండి

**లెజెండా బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్**

**గుంతకల్లు జనవరి 10 సూర్య న్యూస్ :** రక్తదానం చేసి ప్రాణదాతలు కండని గుంతకల్లు లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ శుక్రవారం గుంతకల్లు గవర్నమెంట్ ఆసుపత్రిలో తలసేమియా పేషెంట్ కు రక్తం అవసరం కాగా, లెజెండ్ బ్లడ్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు రంజాన్ అడుగగా స్పందించి సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక ఏపీ స్టేట్ బ్యూరో యూసఫ్ బ్లడ్ బ్యాంకు కి వెళ్లి బి పాజిటివ్ రక్తాన్ని అందజేశాడు.దీంతో రక్తదాతను బ్లడ్ ఆర్గనైజేషన్ సభ్యులతో పాటు గుంతకల్లు గవర్నమెంట్ ఆసుపత్రి డాక్టర్లు సిబ్బంది



పేషెంట్ బంధువులు తదితరులు అభినందించారు.ఈ సందర్భంగా రక్తదాత సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక స్టేట్ బ్యూరో యూసుఫ్ మాట్లాడుతూమీ రక్తదానం మరొకరికి మీరు చేసే ప్రాణదానం అని కొనియాడారు.సకాలంలో స్పందించిన రక్తదాతకు నిండు నూరేళ్ళు ఆయు,ఆరోగ్యం బాగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము.ఈ కార్యక్రమంలో లెజెండ్ టీం రక్తదానంలో గుంతకల్లు రిపోర్టర్ సూర్య వెలుగు జాతీయ తెలుగు దినపత్రిక రిపోర్టర్ ఖాజావలి తదితరులు పాల్గొన్నారు.

## పందెం బరులను ధ్వంసం చేసిన

# చిల్లకల్లు పోలీసులు



**జగ్గయ్యపేట జనవరి10 సూర్య న్యూస్** సంక్రాంతి సందర్భంగా చిల్లకల్లు పోలీస్ స్టేషన్ పరిధిలోని షేర్ మహమ్మద్ పేట శివారులో పందెం బరులను ఏర్పాటు చేస్తున్నారన్న సమాచారం మేరకు నందిగామ ఏసిపి తిలక్ ,జగ్గయ్యపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు, చిల్లకల్లు ఎస్ఐ సూర్యశ్రీనివాస్ వారి సిబ్బంది కలిసి ఆ ప్రాంతాన్ని పరిశీలించారు. ఓనర్ కు మరియు ఆర్గనైజర్లకు నోటీసులు ఇచ్చారు. బరులను ట్రాక్టర్ తో దున్నించారు.గ్రామాల్లో కోడి పందాలు, గుండాట, అసభ్యకర నృత్యాలు మరే ఇతర జూద క్రీడలు నిర్వహించరాదని, పాల్గొనరాదని, ఇటువంటి అసాంఘిక కార్యక్రమాల్లో పాల్గొన్న మరియు ప్రోత్సహించిన లేదా నిర్వహించిన వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు.

# క్వారీ గుంతలో పడి విద్యార్థి మృతి

**బుక్కరాయసముద్రం జనవరి 10 సూర్య న్యూస్** బుక్కరాయసముద్రం క్వారీ గుంతలో పడి విద్యార్థి మృతి చెందిన సంఘటన బుక్కరాయ సముద్రం మండలం పసులూరు గ్రామంలో నందు చోటుచేసుకుంది స్థానికులు కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు అసలు గ్రామంలో నివసిస్తున్న దుబ్బప్ప గారి ఓబులేసు అంజినమ్మ దంపతులు కీ ముగ్గురు కుమారులు మూడవ కుమారుడు అయిన దుబ్బప్ప గారి ప్రసాద్( 11) పసలూరి గ్రామం నందు ఐదవ తరగతి చదువుతున్నాడు ముగ్గురు పిల్లలతో కలిసి వారి తోట సమీపాన కమ్మ గుడ్డము అనే కొండ దగ్గర కంకర తోలిన క్వారీ నందు గుంతలో నీరు ఉండడం చూసి ఈదలాడుటకు గుంతలోకి దిగినారు అని గుంతలోనే ఊపిరాడక



చనిపోయినాడు అని తెలిపారు సమీపంలో ఉన్న కొంతమంది బాలుడిని బయటకు తీసి నీరు కట్టించడం జరిగినది అప్పటికే చనిపోయినాడు అని తెలుసుకున్నారు ఓబులేసు కూలి పనులు చేసుకుంటూ తమ పిల్లల్ని ముగ్గరిని చదివించుకుంటూ ఉండేవాడు తన మూడవ కుమారుడైన ప్రతాప్ చనిపోయినది చూసి ఆవేదన చెంది కుప్పకూలిపోయాడు బుక్కరాయసముద్రం పోలీసులకు సమాచారం అందించడంతో వచ్చి మృతదేహాన్ని అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమాస్టర్ర తరలించారు బుక్కరాయసముద్రం పోలీసులు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా ముగిసిన తితిదే ధార్మిక కార్యక్రమాలు

**జూపాడుబంగ్లా జనవరి 10సూర్య న్యూస్** సామాజిక బాధ్యతను గుర్తుచేసి, పురోభివృద్ధికి దోహదపడేవే పండుగలు అని, పండుగల వెనుక ఉన్న పరమార్థాన్ని తెలుసుకోవాలని , అప్పుడే భారతీయ సంస్కృతియొక్క ఔన్నత్యాన్ని తెలుసుకోవచ్చని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా, జూపాడుబంగ్లా మండలం, పారుమంచాల గ్రామంలోని శ్రీ రామాలయం నందు గత నాలుగు రోజులుగా జరుగుతున్న ధార్మిక ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమాల ముగింపు సందర్భంగా గోపూజ మరియు కుంకుమార్చన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు ప్రవచించారు. మూడు రోజులపాటు శ్రీమద్రామాయణం మహాభారతం భగవద్గీతలపై తితిదే ధర్మాచార్యులు ఆమంచి వేంకటేశ్వర్లు చేసిన ధార్మిక





ప్రవచనాలు భక్తులను ఎంతగానో అలరించాయి. ఈ కార్యక్రమంలో శ్రీ రామాలయం కమిటీ అధ్యక్షులు లోకేశ్వర రెడ్డి, భజన మండలి అధ్యక్షులు మండ్ల రాముడు, ధర్మ ప్రచార మండలి సభ్యులు పి.రామచంద్రుడు, శివశంకర్ రెడ్డి, భజన మండలి సభ్యులు పి.శివారెడ్డి, పాపయ్యాచారి, ఎస్.వెంకటస్వామి, జనార్ధన రెడ్డి, డోలక్ మాష్టరు డి.బాబు, ఎన్.ఆంజనేయులు, ఒ.వెంకటరమణ, తెలుగు వెంకటేశ్వర్లు, సి.రాము, సి.శేఖర్, ఎం.పవన్ కుమార్, జి.పుల్లయ్య, కె.మహేశ్, తోట రమేశ్, సురేందర్ రెడ్డి, శివ, పి.చిన్న స్వాములుతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సూర్య

శనివారం 11 జనవరి, 2025

# నందిగామ మున్సిపాలిటీకి మహర్దశ

**పట్టణంలో అభివృద్ధే అజెండాగా**

**మౌలిక వసతులైన రహదారులు, తాగునీరు, వీధిదీపాలు**

**పారిశుధ్యంవంటి సమస్యలతో గత ఐదేళ్లలో తీవ్ర అవస్థలను ప్రజలు అనుభవించారు**

**సుమారు కోటి రూపాయలతో పట్టణ అభివృద్ధి**

**అన్ని వార్డుల్లో మౌళిక వసతులు కల్పించడమే లక్ష్యం**

**అభివృద్ధి, సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం : తంగిరాల సౌమ్య**

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి 10 సూర్య న్యూస్ :** నందిగామ మున్సిపాలిటీకి మహర్దశ పట్టనుంది.ఇందుకు సంబంధించి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలను చేపట్టింది. ఈ



ఆర్థిక సంవత్సరం నుంచి మున్సిపాలిటీల నిధులను సొంత ఖర్చులకే వినియోగించుకునే వెసులుబాటును కూటమి ప్రభుత్వం కల్పించింది. ఇకపై మున్సిపాలిటీల్లో పూర్తిస్థాయిలో వసతుల కల్పనపై దృష్టి సారించనున్నారు.నందిగామ పట్టణంలోని అన్ని వార్డులను అభివృద్ధి చేసేందుకు ఆరునెలల కాలంలోనే ఒక కోటి 70 లక్షలు మంచినీటి సరఫరాకు, ఒక కోటి 30 లక్షలు రోడ్లకు, కోటి రూపాయలు పారిశుద్ధ్య పనులకు నిధులు కేటాయించడం జరిగిందని ఏపీ విప్, ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. శుక్రవారం పలు వార్డుల్లో బీటీ, సీసీ రోడ్లు మరియు ఆర్ సీ సీ డ్రైన్లు, మంచినీటి సరఫరాకు వాల్స్, పైప్ లైన్ల పునరుద్ధరణ వంటి సుమారు పది అభివృద్ధి పనులను జనరల్ మరియు 15వ ఆర్థిక సంఘం నిధులతో శంకుస్థాపన కార్యక్రమాలను కూటమి నేతలు, అధికారులతో కలసి చేపట్టారు.ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ నందిగామ పట్టణంలోని అన్ని వార్డుల్లో మౌళిక వసతులు కల్పించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. తాగునీరు, డ్రైనేజీలు, సీసీరోడ్ల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని తంగిరాల సౌమ్య అధికారులను ఆదేశించారు. నిర్మాణ పనులు నాణ్యతతో చేపట్టాలని ఆదేశించారు. ఏ మున్సిపాలిటీ నిధులను ఆ ప్రాంతంలోనే అభివృద్ధి పనులకు వినియోగించుకునేలా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుందని, దీంతో నందిగామ మున్సిపాలిటీ మరింతగా ఆర్థిక పరిపుష్టి సాధించే అవకాశం ఉందన్నారు.

## లేపాక్షి ఆలయాన్ని సందర్శించిన కేంద్ర మంత్రి

**హిందూపురం జనవరి 10 సూర్య న్యూస్** స్థానిక నియోజకవర్గ పరిధిలోని ప్రపంచ ప్రసిద్ధిగాంచిన లేపాక్షి శ్రీ దుర్గా పాపనాశేశ్వర రఘునాథ ఆలయాన్ని శుక్రవారం కేంద్ర



ఆర్థిక సహాయ మంత్రి పంకజ్ చౌదరి సందర్శించారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక అలంకరణ గావించి ఉశ్శేష పూజలు నిర్వహించారు. ఆలయ ఆలయ విశిష్టతను గురించి కేంద్రమంత్రికి ఆలయ గైడ్ వివరించారు. కేంద్రమంత్రి ఆలయ విశిష్టతను గూర్చి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. వీరి వెంట స్థానిక నాయకులు, పెనుగొండ ఆర్డీవో ఆనంద్ కుమార్, లేపాక్షి తాసిల్దార్ సౌజన్య లక్ష్మి, స్థానిక అధికారులు, సర్కిల్ ఇన్స్పెక్టర్ జనార్ధన్ , ఆలయ సిబ్బంది,రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పశువుల షెడ్ల ప్రారంభోత్సవాల్లో పాల్గొన్న ఎంపీపీ దాసరి సునీత




**బుక్కరాయసముద్రం జనవరి 10 సూర్య న్యూస్** మండలం నందు వివిధ గ్రామపంచాయతీలలో పశువుల షెడ్లను నిర్మించుకున్న లబ్ధిదారులు దండువారిపల్లి రవికుమార్,చెన్నంపల్లి తలారి సూరి,రేకులకుంట గురుమూర్తి ,విజయ్ కుమార్



మరియు కొర్రపాడు రామాంజనేయులు , వడియం పేట గోపాల కృష్ణ ,లబ్ధిదారులు ఇదివరకే క్షేత్రస్థాయిలో పూర్తి చేసుకున్న పశువుల షెడ్ల పనులను ఎంపీపీ దాసరి సునీత చేతుల మీదుగా ప్రారంభించడం జరిగినది.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ లబ్ధిదారులందరూ పశువుల షెడ్లను సద్వినియోగం చేసుకొని పాడి పరిశ్రమను అభివృద్ధి పరుచుకొని వాటి ద్వారా సంపాదన ఉత్పత్తిని పెంపొందించుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి సాల్మన్ రాజ్, ఏపీవో పోలేరయ్య , ఈసి శివరామకృష్ణ, పంచాయతీ సెక్రెటరీ ఆదిలక్ష్మి ,కూటమి నాయకులు బుల్లే నారాయణస్వామి,దండువారిపల్లి బండి రామకృష్ణ ,బండి ఆదినారాయణ,తలారి రంగయ్య ,వడియంపేట సర్పంచ్ నాగార్జున , చేన్నంపల్లి మల్లికార్జున్‌రెడ్డి, కొర్రపాడు ఎంపిటిసిలు ఆదినారాయణ,సోమశేఖర్ , సచివాలయ సిబ్బంది,ఉపాధి టెక్నికల్అసిస్టెంట్లు,ఫీల్డ్ అసిస్టెంట్లు,ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన ఎస్సార్ఐటీ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

**ప్రొద్దుటూరు జనవరి 10 సూర్య న్యూస్** స్థానిక సాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ అఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో




శుక్రవారం న కళాశాల మేనేజమెంట్ ప్రిన్సిపాల్,హెచ్.ఓ.డి లు, స్టాఫ్ మరియు విద్యార్థిని విద్యార్థులచే ఉదయం నుంచి సాయంత్రము వరకు సంక్రాంతి సంబరాలు నిర్వహించుకోవడం జరిగినది అని ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి పేర్కొన్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బాల మద్దిలేటి పాల్గొని, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కళాశాల వాతావరణము చూస్తూ ఉంటే మా ఊరిలో సంక్రాంతి పండుగ జరుపుకున్నట్లు ఉందని అన్నారు. చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి మాట్లాడుతూ పాల్గొన్న ప్రతి ఒక్కరు సాంప్రదాయ దుస్తులు ధరించి, ఉత్సాహంగా సంబరాలు జరుపుకోవడము మంచి సంప్రదాయము



అన్నారు. కరస్పాడెంట్ వీరకళ్యాణ్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు ఒక్కటిగా శ్రమించి గ్రామీణ వాతావరణమును సృష్టించి సంక్రాంతి పండుగ ముందే వచ్చిందన్నా స్పృహ కల్పించారు అని కొనియాడారు ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడము ద్వారా విద్యార్థులలో ఐకమత్యము,వారిలో వున్నా టాలెంట్ బహిర్గతము చేసుకోవడానికి ఉపయోగపడుతుందని అని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయని అన్నారు. కళాశాల ప్రాంగణములో విద్యార్థులచే నిర్వహించిన రంగోలి,



కోలాటం, ఉత్తమ వస్త్రాలంకరణ, పిండి వంటలు, చెక్క భజన, సాంస్కృతిక కార్యక్రమాలు ఫోటోగ్రఫీ, చిత్రలేఖనం, బొంగరాలట, హరిదాసుల కీర్తనలు, ఆద్యంతము సాంప్రదాయ భరితంగా కేరింతల మధ్య ఉత్సాహంగా నిర్వహించారు. అనంతరము బహుమతుల ప్రదానము చేశారు.కార్యక్రమములో చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి,వైస్ ప్రెసిడెంట్ వీరకుమార్ రెడ్డీ, కరస్పాడెంట్ వీరకల్యాణ్ రెడ్డి,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ .ఏ.వెంకటేశ్వర రెడ్డి. హెచ్.ఓ.డి లు, అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వైకుంఠ ఏకాదశి

**రుద్రవరం జనవరి 10 సూర్య న్యూస్** మండల కేంద్రం రుద్రవరం లోని కాశీ విశ్వేశ్వర ఆంజనేయస్వామి, లక్ష్మీ వెంకటేశ్వర స్వామి, శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి



ఆలయాలతో పాటు పలు దేవాలయాలలో వైకుంఠ ఏకాదశి వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం తెల్లవారుజామున నుంచి ఉత్తర ద్వారం ద్వారా స్వామిని దర్శించుకున్నారు. అలాగే దుర్వి లక్ష్మీనరసింహస్వామి, గుట్ట కొండ లక్ష్మీనరసింహస్వామి, భాస్కర నందీశ్వర ఆలయం, ఆంజనేయ స్వామి దేవాలయం తదితర దేవాలయాల్లో భక్తులు వందలాదిగా వెళ్లి స్వాములను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయాల్లో అర్చన, కళ్యాణం, గ్రామోత్సవం నిర్వహించారు. వేలాదిగా తరలివచ్చిన భక్తులకు శ్రీ వాసాపురం వెంకటేశ్వర స్వామి ఆలయంలో పలహారం తో పాటు, భోజన వసతులు కల్పించారు.

## స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

**చిలకలూరు గ్రామ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి దంపతులను సన్మానిస్తున్న ట్రస్ట్ సిబ్బంది.**

**రుద్రవరం జనవరి 10 సూర్య న్యూస్** మండల పరిధిలోని చిలకలూరు గ్రామపంచాయతీ సర్పంచ్ గోపవరం ప్రసాద్ రెడ్డి ,అన్నపూర్ణమ్మ దంపతులు శుక్రవారం అన్నదానం చేసి



మానవతా దృక్పథాన్ని చాటుకున్నారు. సుదూర ప్రాంతాల నుండి ఎర్రగుంట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు పొందుతూ ఉన్న మహిళలకు వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైకుంఠ ఏకాదశి సందర్భంగా అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ అన్ని దానాల కన్నా అన్నదానం మహా గొప్పదని అందులోనూ గర్భిణీ ,బాలింత మహిళలకు వారి కుటుంబ సభ్యులకు అన్నదానం చేయడం ఒక పుణ్యఫలం అని పేర్కొన్నారు. వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతినెల అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తూ ఎందరో మహిళలకు అన్నదానం నిర్వహించి ప్రత్యక్షంగా పరోక్షంగా కారణమవుతూ మానవతా దృక్పథాన్ని చాటుకుంటున్న వివేకానంద సొసైటీ సేవలను కొనియాడారు. అనంతరం వైద్యాధికారులు షబ్బీర్ వలి , భవ్య శ్రీ లు,వైద్య సిబ్బంది, ట్రస్ట్ సభ్యులు పూలమాలలతో శాలువలతో ఘనంగా సన్మానించారు.

## కిషోర్ వికాసం కార్యక్రమంలో భాగంగా పాఠశాలల్లో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**కృష్ణా బ్యూరో జనవరి 10సూర్య న్యూస్ :** కిషోర్ వికాసం కార్యక్రమంలో భాగంగా ఐసిడిఎస్ ఆధ్వర్యంలో కృష్ణాజిల్లా అవనిగడ్డ నియోజకవర్గ పరిధిలోని చల్లపల్లి మండలం రామానగరం



చల్లపల్లి పబ్లిక్ స్కూల్ నాగార్జున పబ్లిక్ స్కూల్ శ్రీ చైతన్య స్కూల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో కిషోర్ వికాసం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కమిటీ సభ్యులు పాల్గొన్నారు అంగన్వాడి సచివాలయ ఎన్జీవో నాయకులు ఏఎన్ఎం లతో పాటు తదితరులు కమిటీలో సభ్యులుగా ఉండి కిషోర్ బాలికల అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు ఈ సందర్భంగా కమిటీ సభ్యులు మాట్లాడుతూ కిషోర్ బాలికలు అవగాహన కలిగి ఉండాలని అన్ని చట్టాలు తెలిసి ఉండాలి అన్నారు ఎవరైనా తెలియని వ్యక్తులు తిను పదార్థాలు ఇచ్చిన తీసుకోరాదని గుర్తు తెలియని వ్యక్తుల వెంట ఎక్కడికి వెళ్లరాదని అలాంటివారు ఎదురైతే వెంటనే సంబంధిత శాఖ అధికారులకు స్థానిక సచివాలయ అధికారులకు అంగన్వాడీ కార్యకర్తలకు సమాచారం అందించాలని సూచించారు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన కల్పించడంతోపాటు పాఠశాలలో ఎవరైనా బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన బాధపడే విధముగా వ్యవహరించిన వెంటనే 181 కు సమాచారం అందించాలని తెలిపారు బాలురు చెడు అలవాటులకు దూరంగా ఉండాలని మత్తు పదార్థాలు కు అలవాటు పడి బంగారు భవిష్యత్తు పాడు చేసుకోకూడదని తెలిపారు గంజాయి మత్తు పదార్థాలు ఎక్కడైనా అమ్మిన వెంటనే సంబంధిత అధికారులకు తెలియపరచాలని చెప్పారు అనంతరం పలు విషయాలు తెలియజేస్తూ బాలురు బాలికలలో అవగాహన కల్పించడంతోపాటు మైనర్ బాలికల వివాహాలపై అవగాహన కల్పించారు ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్న ఎడల వెంటనే స్థానిక అంగన్వాడీ కార్యకర్తలకు తెలియపరచాలని తెలిపారు ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ధనలక్ష్మి సరిత సుజాత లీలావతి లతో పాటు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తర ద్వారం ద్వారా ఏడువారాల వెంకన్న దర్శనం

**వేలాదిగా దర్శించుకున్న భక్తులు ...స్వామివారిని దర్శించుకున్న మంత్రి సుభాష్**

**మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రమణ్యం:ఎమ్మెల్యే బండారు సత్యానందరావు**

**ఆత్రేయపురం జనవరి 10సూర్య న్యూస్ :** ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆ దేవదేవుడు ఏడువారాల వెంకన్న దర్శనం



భక్తులకు కల్పించారు. మన సంప్రదాయాలో వైకుంఠ ఏకాదశి అత్యంత ప్రాముఖ్యత ఉంది. దీనినే ముక్కోటి ఏకాదశి అంటారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి గ్రామంలో ఎర్రచందన రూపంలో వెలసి ఏ డు వారాలు ఏడు ప్రదక్షిణాలు చేస్తే చాలు ఏడేడు జన్మల పుణ్య ఫలముగా పిలవబడి కోరిన కోర్కెలు తీర్చే స్వామి, కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ముక్కోటి ఏకాదశి సందర్భంగా అదే రోజు వైష్ణవ ఆలయంలో ఎదురుగా ఉన్న ద్వారాన్ని మూసేసి, ఉత్తర ద్వారాన్ని తెరిచి, ఆ ద్వారం నుండి స్వామిని దర్శనాన్ని చేయిస్తారు.ఈ ఉత్తర ద్వారాన్ని వైకుంఠ ద్వారం అని పిలుస్తారు.శుక్రవారం స్వామివారిని దర్శించుకోవడానికి భక్తులు వేలాదిగా తరలివచ్చి వెంకటేశ్వర స్వామి దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు స్వామి వారి మేలుకొలుపు నిర్వహించి హారతులు ఇచ్చి తెల్లవారి మూడు



గంటల నుండి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. అనంతరం పల్లకి సేవ నిర్వహించి వీధుల్లో ఊరేగించారు. ఇదే తరహాలో కార్మిక శాఖ మంత్రి సుభాష్, మాజీ





శాసనమండలి డిప్యూటీ చైర్మన్, రెడ్డి సుబ్రమణ్యం దంపతులు, స్థానిక కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు దంపతులు, జనసేన పార్టీ బండారు శ్రీనివాసు దంపతులు, వెంకటేశ్వర స్వామి దర్శించుకుని, ప్రత్యేక పూజలు చేయించుకున్నారు. ఆలయ డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్,ఘనస్వాగతం పలికి వచ్చిన భక్తులకు, ప్రముఖ నాయకులకు,ఆలయం సిబ్బందితో కలిసి ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు. అలాగే మంత్రుల, ఎమ్మెల్యే వెంట పార్టీ నాయకులు, జిల్లా నీటి ప్రాజెక్టు ఉప అధ్యక్షులు,



వాడపల్లి దేవస్థానం మాజీ చైర్మన్ కరుటూరి నరసింహారావు, మండల పార్టీ అధ్యక్షులు ముదునూరి వెంకటరాజు గబ్బర్, వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ మాట్లాడుతూ తిరుపతి దేవస్థానం ఒక ప్రత్యేకత అవుతే, కోరిన కోర్కెలు తీర్చుతున్న వాడపల్లి వెంకటేశ్వర స్వామి రెండో స్థానం నిలుస్తుందని, ఇటువంటి ఆలయాల పట్ల ఎన్డీఏ కూటమి ప్రభుత్వం,ప్రధాని మోడీ సహకారంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో,ఆలయ అభివృద్ధికి కృషి చేస్తుందని పేర్కొన్నారు. వాడపల్లి ఆలయ ప్రాముఖ్యత వెంకటేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధి, ఈ ఆత్రేయపురం మండలంలో టూరిజం అభివృద్ధి చేయాలని, కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కోరినట్లు, చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్, స్పందించి అభివృద్ధి చేయడానికి మా వంతు సహాయం అందించడం జరుగుతుందని, హామీ ఇచ్చినట్లు మంత్రి సుభాష్ గుర్తు చేశారు.

EDITED PUBLISHED AND WONEDBY N.MAHESWARA REDDY PUBLISHED AT D.NO 1/171/2 DEVANAKONDA (M&POST) 518465, KURNOOL DIST, AP, PRINTED AT SRI LAKSHMI OFFSET PRINTERS AND PUBLICATIONS D.NO 1/171/2 DEVANAKONDA (M&POST)518465 KURNOOL DIST. CONTRACT CELL NO. 9010008143,RNI APTEL 2022/82194 Gmail :suryavelugutelugu daily@gmail.com

### రంగనాథ స్వామి ఉత్తర ద్వార దర్శనం

# పూర్వజన్మ సుకృతం

**రంగడిని దర్శించుకున్న మంత్రి నారాయణ సతీమణి రమాదేవి**

**నెల్లూరు సిటీ జనవరి 10 సూర్య న్యూస్** నెల్లూరు నగరంలోని పెన్నా నది తీరంలో వేంచేసియున్న ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ తల్పగిరి రంగనాథ స్వామివారిని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి రమాదేవి ఆమె కుటుంబ సభ్యులు దర్శించుకున్నారు. శుక్రవారం తెల్లవారుజామున రంగనాథ స్వామిని వైకుంఠ ద్వారం గుండా దర్శనం చేసుకునేందుకు విచ్చేసిన ఆమెకు దేవస్థానం అధికారులు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీదేవి భూదేవి సమేత రంగనాథ స్వామిని దర్శించుకున్న ఆమె వైకుంఠ ఏకాదశి సందర్భంగా రంగనాథ స్వామినీ ఉత్తర ద్వార నుండి దర్శనం చేసుకోవడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని అన్నారు. స్వామి వారి ఆశీస్సులు కృపాకటాక్షాలు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని ఆమె ఈ సందర్భంగా ఆకాంక్షించారు.





### ముక్కోటి ఏకాదశి శుభ పర్వదినం సందర్భంగా

# లడ్డు ప్రసాదాలు వితరణ

**నెల్లూరు జనవరి 10 సూర్య న్యూస్** నెల్లూరు రంగనాయకుల పేట లోని వెలసియున్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి వారి దేవస్థానమునందుశుక్రవారం ముక్కోటి ఏకాదశి శు భ పర్వదినం సందర్భంగా జై శ్రీరామ హనుమాన్ భక్త బృందం వారి ఆధ్వర్యంలో 55 వేలు డ్రై ఫ్రూట్స్ లడ్లను భక్తులకు ప్రసాదం వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెల్లూరు రంగనాయకుల పేటలో వెలసిఉన్న శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి ఆలయంలో గత 9 సంవత్సరములుగా ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు ... అదేవిధంగా 10వ సంవత్సరం కూడా చీరాల నుంచి ప్రత్యేకంగా తయారు చేయించిన 55వేలు డ్రై ఫ్రూట్ లడ్లను భక్తులకు ప్రసాద వితరణ చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. పై కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులందరూ పాల్గొని స్వామివార్లను దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు.అదేవిధంగా నెల్లూరు ప్రజలు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో నిండు నూరేళ్లు జీవించాలని శ్రీ తల్పగిరి రంగనాథ స్వామిని వేడుకున్నారు. స్వామివారి సేవ చేయడం కోసం జై శ్రీరామ హనుమాన్ భక్త బృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు.అదేవిధంగా తిరుమల తిరుపతి దేవస్థానం తరహాలో ముక్కోటి ఏకాదశి జరిగిందని తెలిపారు.వైకుంఠ ద్వార దర్శనానికి విచ్చేయు భక్తులకు సేవగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా వచ్చే సంవత్సరం కూడా జై శ్రీరామ హనుమాన్ భక్త బృందం వారి ఆధ్వర్యంలో ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు శ్రీ తల్పగిరి రంగనాథ స్వామి కృప ఎల్లవేళలా ఉండాలని కోరారు.పై కార్యక్రమంలో జై శ్రీరామ్ హనుమాన్ భక్తు బృందం కమిటీ సభ్యులు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




### తల్లి దండ్రులను వేదించే కొడుకులపై నాన్‌బెయిల్‌బులు

# కేసులు పెడుతాం:ఆర్‌డిఓ

**కావలి జనవరి10 సూర్య న్యూస్** తల్లి దండ్రులను వేదిస్తే కుమారులు, కుమార్తెలపై నాన్‌బెయిల్‌బులు కేసులు పెడుతామని ఆర్‌డిఓ పేర్కొన్నారు. శుక్రవారం దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి ఆధ్వర్యంలో ఆర్‌డిఓకు వినతి పత్రం అందచేసారు. ఇటీవల తల్లి దండ్రుల ఆస్తులను వ్రాయించుకొని వారిని గాలికి వదిలివేసి ఆలన పాలన చూడకుండా కుమారులు, కుమార్తెలపై 2007 చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆర్‌డిఓ హెచ్చరించారు. దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్ మల్లి ఆధ్వర్యంలో అల్లూరు నివాసి ఈగలపాటి చెంచమ్మను కుమారులు వేదిస్తుండటంతో వివరాలను ఆర్‌డిఓకి తెలియచేసారు. ఆర్‌డిఓకు ఫిర్యాదు చేయడంతో ఆర్‌డిఓ అలాంటి కుమారులు, కుమార్తెలపై సుప్రీం కోర్టు గైడ్‌లైన్స్ ప్రకారం ఆస్తులు వ్రాయించుకొన్నా వాటిని వెంటనే రద్దు చేస్తామని ఆర్‌డిఓ అన్నారు. ఈసందర్భంగా ఆర్‌డిఓతో ఎస్ మల్లి మాట్లాడుతూ 5 సంవత్సరాల నుండి తల్లిదండ్రులను గాలికి వదిలివేయడం వలన రైల్వేస్టేషన్‌లు, బస్‌స్టేషన్‌ల వద్ద యాచిస్తున్నారని ఈ విధంగా తల్లిదండ్రులను గాలికి వదిలివేసి ఆస్తులను వ్రాయించుకొన్నవారిపై కఠినంగా వ్యవహరించాలని ఆర్‌డిఓ దృష్టికి తీసుకొని వచ్చారు. కావలి డివిజన్‌లో ప్రభుత్వం తరుపును రెండు వృద్ధాశ్రమలు ఏర్పాటు చేయాలని ఒకటి పట్టణంలో, మరొకటి గ్రామాలలో ఏర్పాటు చేయాలని కోరారు. చెంచమ్మ కుమారులు, కుమార్తెలపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఆర్‌డిఓను కలిసి వృద్దుల సమస్యలను వివరించారు. ఈకార్యక్రమంలో ఈగలపాటి చెంచమ్మతో పాటు జరుగుమల్లి విజయరత్నం, ముక్కు మోహన్‌రావు, ఏ రత్నం, పాల్గొన్నారు. ఆమెను చిత్రహింసలు పెట్టేవారిపై బ్కెండోవర్ కేసులు పెడుతామని అన్నారు. విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటామని అన్నారు.



# ఘనంగా వైకుంఠ ఏకాదశి పూజలు

**హిందూపురం జనవరి 10 సూర్య న్యూస్** స్థానిక పట్టణంలోని పేట వెంకటరమణ స్వామి ఆలయం, లేపాక్షి తిరుమల దేవరప్ప ఆలయంలో శుక్రవారం వైకుంఠ ఏకాదశి పర్వదినం పురస్కరించుకొని పూజలు ఘనంగా నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినం సందర్భంగా పట్టణంలోని భక్తులు పేట వెంకటరమణ స్వామి ఆలయంకు చేరుకొని వెంకటేశ్వర స్వామి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా లేపాక్షి తిరుమలదేవర ఆలయానికి భక్తులు విచ్చేసి తిరుమల దేవర స్వామి వారిని దర్శించుకుని తరించిపోయారు. శుక్రవారం ఉదయమే ఆలయం ఉత్తర ద్వారం ద్వారా ఆలయాల్లో ప్రవేశించి స్వామివారిని దర్శించుకుని విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద వినిమయం గావించారు, ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, తెలుగుదేశం మండల కన్వీనర్ జయప్ప, ఈడిగ ఆదిమూర్తి, ఈడుగా అంజినప్ప, రిటైర్డ్ టీచర్ నాగరాజు, ఎక్స్ సర్పంచ్ రవీంద్రనాథ్, తదితరులు పాల్గొన్నారు.



# వైకుంఠం ద్వారం కు ప్రత్యేక పూజలు నిర్వహించిన శ్రీ మఠం పీఠాధిపతులు







**మంత్రాలయం జనవరి 10 సూర్య న్యూస్** ప్రసిద్ధి పుణ్య క్షేత్రమైన మంత్రాలయం లో పాత ఊరులో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదీంద్ర తీర్థుల వైకుంఠ ద్వారా నికి ప్రత్యేక పూజలు నిర్వహించి వైకుంఠ ద్వారంలో ప్రవేశించారు. ముందుగా వైకుంఠ ఏకాదశి సందర్భంగా పీఠాధిపతులు శ్రీ వెంకటేశ్వర స్వామి కి ప్రత్యేక పూజలు నిర్వహించి మంగళారతులు సమర్పించారు. అనంతరం వైకుంఠ ద్వారం గుండా ప్రవేశించి భక్తులు కు ఆశీర్వదించారు. భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి శ్రీ వెంకటేశ్వర స్వామి ని దర్శించుకుని వైకుంఠ ద్వారం గుండా ప్రవేశించారు.

## ఘనంగా వైకుంఠ ఏకాదశి వేడుకలు

**దేవనకొండ (రూరల్) జనవరి10 సూర్య న్యూస్** మండల పరిధిలో ని వెలమకూరు గ్రామం నందు ప్రసిద్ధి చెందిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని శుక్రవారం ఉత్తర గోపురం దర్శనంకై భక్తులు పోటెత్తారు శుక్రవారం తెల్లవారుజామున నుంచే వెలమకూరు గ్రామ చుట్టుపక్కల గల మండలాల పరిధిలోని గ్రామాల ప్రజలు అదేవిధంగా ఆదోని ప్రాంతం నుంచి భారీగా భక్తులు తరలిరావడం కనిపించింది. ఇవాళ తెల్లవారుజామున 5:00 గంటల నుంచి భక్తులకు ఆలయం ఉత్తర గోపురం దర్శన భాగ్యం కల్పించారు ఈ ఏడాది అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారని వెలమకూరు గ్రామ ప్రజలు అన్నారు.



### గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసమే

# పల్లె పండుగ

**శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**

**ఎన్టీఆర్ బ్యూరో జనవరి10 సూర్య న్యూస్** జగ్గయ్యపేట నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసమే పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని



శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్ తాతయ్య అన్నారు. పల్లెలే దేశానికి పట్టు కొమ్మలు అనే నినాదంతో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ,ఉపముఖ్యమంత్రి కొణెదల పవన్ కల్యాణ్ ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జగ్గయ్యపేట మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో 2,30,000 రూపాయలతో ఉమ్మడి వెంకటేశ్వర్లు కి చెందిన గోకులంను అదేవిధంగా షేర్ మహమ్మద్ పేట క్రాస్ రోడ్డు మారుతి నగర్ లో 25 లక్షల రూపాయలతో నిర్మించిన డ్రైనేజీ, సీసీ రోడ్డును కూటమి నాయకులతో కలిసి శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్యమాట్లాడుతూ,ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నారని చెప్పారు. గత వైకాపా ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలకు కేటాయించిన నిధులను దారి మళ్లించారని ఆరోపించారు. నేడు ఆ పరిస్థితి లేదన్నారు. అభివృద్ధి ధ్యేయంగా కూటమీ ప్రభుత్వం ముందుకు వెళుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కట్ట వెంకట నరసింహారావు. యానాల గోపీచంద్. నీటి సంఘం నాయకులు నాగయ్య షేర్ మహమ్మద్ పేట గ్రామ పార్టీ అధ్యక్షులు ఎస్ కే సుభాని నాగుల మీరా బడే మియా, లింగ%శీ% నాగేశ్వరరావు, కూటమి నాయకులు మరియు అధికారులు పాల్గొన్నారు.

### ఇష్టపద ట్రస్ట్ ఆధ్వర్యంలో...

# వైకుంఠ ఏకాదశి పూజలు

**మంత్రాలయం జనవరి 10 సూర్య న్యూస్** కర్నూలు జిల్లా, మంత్రాలయం మండలం లో గల ఇష్టప్రద ట్రస్ట్ సంస్థ వారు , లో కళ్యాణ అర్థమై విశేష వైకుంఠ ఏకాదశి పురస్కరించుకొని కర్నాటక రాష్ట్రం రాయచూరు జిల్లా, గబ్బురు గ్రామం లో గల శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారి దేవాలయంలో, లక్ష పుష్పార్చన ,తులసి అర్చన , వేదమంత్రాలతో బ్రాహ్మణ పండితుల సమక్షంలో నిర్వహించారు. అనంతరం భాగవత పారాయణ, వైకుంఠ ఏకాదశి యొక్క ప్రాముఖ్యత ప్రవచనలను, నిర్వహించారు. ఇందులో గబ్బురు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర దేవస్థానం ప్రధాన అర్చకులు ,, బ్రాహ్మణ సంఘం, ఇష్టప్రద ట్రస్ట్ వ్యవస్థాపకులు ఫణీంద్ర జోషి వారి గురువులు తిరుమల ఆచార్ జోషి, శిష్య పరివారం సందీప్, శివాజీ, నరహరి, మరియు గబ్బూరు గ్రామ ప్రజలు పాల్గొని స్వామివారిని ఉత్తర ద్వారం దర్శనం చేసుకున్నారు.







### రైల్వే భూ సేకరణ నష్టపరిహారంపై

# రైతులతో గ్రామసభ




**గోరంట్ల జనవరి 10 సూర్య న్యూస్** మండల పరిధిలోని పాలసముద్రం గ్రామం నుండి హిందూపురం వరకు నూతనంగా రైల్వే లైన్ భూ సేకరణ చేపడుతున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం పుట్టపర్తి రెవెన్యూ డివిజనల్ అధికారి సువర్ణ అధ్యక్షతన గోరంట్ల మండలం వడిగేపల్లి గ్రామ నందు రైల్వే కి సంబంధించి భూసేకరణ లో బాగంగా భూములు పోతున్న రైతులతో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సువర్ణ మాట్లాడుతూ భూ సేకరణలో రైతులకు ఎలాంటి పొరపాట్లు జరిగిన వాటిని సవరించి రైతులందరికీ న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో తహశీల్దారు మారుతి, మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ సోమశేఖర్ రెడ్డి, సర్వేయర్తాతయ్య, మరియు స్థానిక సర్పంచ్ నరసింహమూర్తి తో పాటు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ రంగనాథుని కళ్యాణం

**శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో పోటెత్తిన భక్త జనం...స్వామివారిని దర్శించుకున్న జూనియర్ సివిల్ జడ్జి**

**పులివెందుల జనవరి10సూర్య న్యూస్:** పులివెందుల వెలసిన శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు కృష్ణస్వామి పల్లి కృష్ణరాజ్యశర్మ ఆధ్వర్యంలో అర్చక బృందం స్వామివారికి అభిషేకాలు విశేష పూజలు నిర్వహించారు ఉదయం 3 గంటల నుంచి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ముక్కోటి ఏకాదశి పురస్కరించుకొని భక్తులు పెద్ద సంఖ్యలో దర్శనానికి తరలివచ్చారు. పురాణ ప్రసిద్ధి చెందిన శ్రీ రంగనాథ స్వామి ఆలయం కావడంతో తండోపతండాలుగా భక్తులు తరలివచ్చారు. స్వామి వారిని పులివెందుల జూనియర్ సివిల్ జడ్జి చంద్రశేఖర్ రెడ్డి తన కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ చైర్మన్ సుధీకర్ రెడ్డి ,ఈవో వెంకటరమణలు ఆలయ మర్యాదలతో జడ్జి చంద్రశేఖర్ రెడ్డికి ఆహ్వానం పలికారు. అనంతరం తీర్థప్రసాదాలు అందజేశారు. అలాగే మాజీ ఎంపీ ,జడ్పీ చైర్మన్ డాక్టర్ తులసిరెడ్డి తన కుటుంబ సమేతంగా తరలివచ్చి స్వామివారిని సేవించుకున్నారు. పులివెందుల మున్సిపల్ కమిషనర్ రాముడు, పట్టణ సీఐ నరసింహులు, శ్రీ అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ బ్యాటరీ ప్రసాద్,కాంగ్రెస్ పార్టీ మాజీ ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి కుటుంబ సభ్యులు, టిడిపి నేతలు బ్రాహ్మణపల్లి వెంకటరామిరెడ్డి, వీరభద్రారెడ్డి కుటుంబ సభ్యులు, శ్రీ లక్ష్మీ దేవస్థానం ఆలయ అధ్యక్షులు తూగుట్ల రామచంద్రారెడ్డి ,ఎమ్మెల్సీ రాంగోపాల్ రెడ్డి సతీమణి ఉమాదేవి ,శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం మాజీ చైర్మన్ లు ఒనిడా సుబ్బారెడ్డి,ఉన్నతి కృష్ణారెడ్డి, కౌన్సిలర్లు రామనాథ యాదవ్, రమణ ,వైసిపి నేత హాల్ గంగాధర్ రెడ్డి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రామమోహన్, కళ్యాణోత్సవ ఉభయ దారులు గుప్తా మెడికల్ స్టోర్ అధినేత మేడందినేష్ కుమార్ , మేడం వంశీ యులు, శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈఓ అల్లం రంగనాయకులు, చల్లా వంశీయులు చంద్రశేఖర్, నారాయణస్వామి, ఎస్ టి యు ఉపాధ్యాయ సంఘ నేత అంగడి నాగేంద్ర, ఎర్రిపల్లె నారాయణ తదితరులు దర్శించుకున్నారు. ఎర్రిపల్లి నారాయణ కుటుంబం స్వామివారి ప్రసాదాన్ని భక్తులకు పంపిణీ చేశారు.





**ఘనంగా శ్రీ రంగనాథ స్వామి కళ్యాణం:–** ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ రంగనాథ స్వామి శ్రీదేవి భూదేవిల వివాహం అత్యంత ఘనంగా నిర్వహించారు. శ్రీ రంగనాథ స్వామి ఆలయంలో ఉదయం కళ్యాణం ఉత్సవ ఉభయదారులు దినేష్ మెడికల్ స్టోర్ అధినేత మేడం దినేష్ కుమార్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు రామ్మోహన్ తదితర్ల పర్యవేక్షణలో కార్యక్రమం జరిగింది. అనంతరం మేడం వంశీయుల ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

**పురవీధుల్లో స్వామి ఊరేగింపు:–** ముక్కోటి ఏకాదశినీ పురస్కరించుకుని పులివెందుల పట్టణ వీధుల్లో గరుడ వాహనంపై శ్రీరంగనాథ స్వామి శ్రీదేవి భూదేవిల సమేతంగా ఊరేగింపు నిర్వహించారు. పట్టణంలోని పూలంగల్ల సర్కిల్ నుంచి శ్రీనివాస హాల్ రోడ్డు, ముత్యాల వారి వీధి, శ్రీకృష్ణదేవరాయ నగర్, అమ్మవారి శాలల మీదుగా ఈ ఊరేగింపును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సూర్య
అవినీతిపై సూర్య అస్త్రం
జాతీయ తెలుగు దినపత్రిక

శనివారం 11 జనవరి, 2025

### కాంగ్రెస్ పార్టీ పరువు బజారుకి ఈడుస్తే ఎంతటి వారైనా

# సహించేది లేదు- ఎమ్మెల్యే కోరం కనకయ్య

**మహబూబాబాద్ జనవరి 10 సూర్య న్యూస్:** మండలంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు నాయకులు కష్టపడి పనిచేసే వారు ఉన్నారని, వారి మధ్య చిన్న చిన్న అగాధాలను పార్టీకి అంటగట్టవద్దని నాయకులకు కార్య కర్తలకు ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య బయ్యారం ప్రెస్ క్లబ్ ప్రతినిధితో ఫోన్ లో ప్రత్యేకంగా శుక్రవారం



తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, బాలాజీ పేట గ్రామంలో డ్వాక్రాకు సంబంధించిన అక్రమాలు తదితర అంశాలపై సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని, తప్పు ఎవరు చేసినా ప్రజలు క్షమించరని, కాంగ్రెస్ పార్టీ ప్రజలకు, సేవ చేసే పార్టీ అని, కార్యకర్తలు నాయకులు వర్గ, వైశ్యామ్యాలతో వైరుధ్యాలతో గ్రూపులుగా ఏర్పడి పార్టీలో అగాధాలను సృష్టించవద్దని హితవు పలికారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ ఒకే వర్గం అని, అది ప్రజల వర్గం అని, ఎవరికి వారు గ్రూపులుగా ఏర్పడి ప్రెస్ మీట్ లు పెట్టి పత్రికలలో ఎవరు ఎక్కవ వద్దని హెచ్చరించారు. రాబోయే స్థానిక, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలలో అందరు కలిసి కట్టుగా ,పని చేసి,పార్టీ గెలుపు కు సహకరించి, ప్రజల మన్ననలను, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి,ప్రజల మన్నలను పొందిన వారికే పదవులు వర్తిస్తాయని అన్నారు.ఎవరైనా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే పార్టీ రాబోయే రోజుల్లో క్రమశిక్షణ చర్యలు ఉంటాయని హెచ్చరించారు.ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కల్గిన కార్యకర్తలు గా పేరు పొందాలని అన్నారు.

### నాచ్యురల్స్ బ్యూటీ సెలూన్ ప్రారంభించిన

# ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి

**ప్రొద్దుటూరు జనవరి 10 సూర్య న్యూస్ :** స్థానిక పట్టణంలోని వైఎంఆర్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన నాచ్యురల్స్ సెలూన్ ను శుక్రవారం శాసనసభ్యులు నంద్యాల






వరదరాజులరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సెలూన్ లోని రూములను పరిశీలించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంద్యాల కొండారెడ్డి సర్వీసులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా న్యాచురల్స్ బ్యూటీ సెలూన్ ఏరియా మేనేజర్ మాట్లాడుతూ ప్రొద్దుటూరు లో తమ 804వ సెలూన్ ను ప్రారం భించామని, గతంలో లాగానే మ రింత మెరుగైన సేవలు అందిస్తామని వివరించారు. విఐపీ, లేడీస్, జంట్స్, ఫ్యామిలీస్, కు ప్రత్యేక క్యాబిన్స్ అందుబాటులో వున్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో సెలూన్ బిల్డింగ్ ఓనర్ డాక్టర్ నిషా, నిర్వాహకులు రమేష్ రెడ్డి, వీరారెడ్డి, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

### వివాద స్థలాన్ని పరిశీలించిన...

# సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్

**హొళగుంద జనవరి 10 సూర్య న్యూస్:** మండల కేంద్రంలోని స్థానిక రెవిన్యూ కార్యాలయంలో వివాద రహితంగా మారిన ఓ భూ సమస్యపై శుక్రవారం ఆదోని డివిజన్



సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ హొళగుంద గ్రామానికి చేరుకుని విభాత స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా బాధితురాలైన మారెమ్మ మరియు బాధితురాలి తాలూకు వారు కర్నూలు జిల్లా కేంద్రంలో స్పందన కార్యక్రమం ద్వారా అలాగే లోకదాలకులో వేసిన పిటిషన్ మేరకు వివాద స్థలాన్ని పరిశీలించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆయన సూచించిన వివరాల మేరకు సర్వేనెంబర్ 365 సి1సి నందు రెండు ఎకరాల 35 సెంట్ల స్థలంలో ఇతరులకు ఈ మధ్యకాలంలో ముటేషన్ జరిగిందని వారు పరిశీలనలో తెలిపారు .అయితే బాధితురాలి పొలం మరియు ముటేషన్ చేపట్టిన వారి పొలం ఇద్దరికీ కూడా ఉందని అయితే సబ్ డివిజన్ ద్వారా కాస్తంత స్థలం 35 సెంట్లు బాధితురాలికి చూపించాలని అదేవిధంగా బాధితురాలి పొలాన్ని వన్ బి అడంగల్ నుండి ఈ మధ్యకాలంలోనే ఏ విధంగా తొలగించారన్న విషయం కూడా ఇంకా తేల్చలేదని పరిశీలన అనంతరం రికార్డులన్నీ కూలంకుశంగా పరిశీలించి బాధితురాలికి న్యాయం చేస్తామని సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ అన్నారు. అదేవిధంగా ఇద్దరి తాలూకు రికార్డులను తమకు ఇవ్వాలని వాటి ద్వారా రికార్డులను పరిశీలించి న్యాయం చేసేలా చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దారు సతీష్ డిప్యూటీ తాసిల్దారు నిజాముద్దీన్ వీఆర్వో తిప్పన్న రెవిన్యూ సిబ్బంది బాధితులు మరియు తెదేపా నాయకులు పంపాపతి, ఎర్రి స్వామి, దిడ్డి వెంకటేష్, రాజన్న ,తిక్క స్వామి, తళారులు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

### మండలంలో పలు అభివృద్ధి కార్యక్రాల పైసమీక్ష నిర్వహించిన

## ఎమ్మెల్యే బత్తుల శాఖల వారీగా ఆయా శాఖల పరిధిలో గల అభివృద్ధి

**తూర్పుగోదావరి/ సీతానగరం జనవరి 10 సూర్య న్యూస్:** సీతానగరం మండలం ఎంపీడీవో కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశం ప్రజలకు నిత్యం




అందుబాటులో ఉంటూ సత్వర సేవలు అందించాలని రాజానగరం ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల అధికారులు ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండి పారదర్శకమైన సేవలందించాలని సూచించారు. ప్రజలే దేవుళ్ళని వారికి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. మండలంలో ఉన్న వ్యవసాయ, విద్యా, పంచాయతీ రాజ్, గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుధ్యం, మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఇలా పలు శాఖల అధికారులతో ప్రజా సమస్యలపై ఎమ్మెల్యే బత్తుల చర్చించారు. ముఖ్యంగా త్రాగునీరు, వీధిలైట్లు, రోడ్లు, డ్రైనేజీల వంటి సమస్యలను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని పేర్కొన్నారు. ఉపాధి హామీ పనుల గురించి సమీక్షించారు. సమస్యల పరిష్కారంలో అలసత్వం గానీ జాప్యం గాని లేకుండా చూడాలన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి సంబంధించి పలు మార్గదర్శకాలను అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో జడ్పీటీసీ, ఎంపీపీ, ఎంపీడీఓ భారతి, ఎమ్మార్వో అంకం శ్రీనివాస్ , సర్పంచ్ లు, ఎంపీటీసీ లు, సెక్రటరీ లు, విఆర్వోలు, మండల గ్రామ అధికారులు, జనసేన పార్టీ సభ్యులు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రతి రైతుకు ప్రతి ఎకరానికి నీరు అందిస్తాం

### సాన శ్రీనివాస్ ప్రసాద్ రావు

**పెదపూడి జనవరి 10సూర్య న్యూస్ :** అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం గండ్రేడు నుంచి కైకవోలు వచ్చేపంట కాలవలో డిసి చైర్మన్ సాన శ్రీనివాస్ ప్రసాదరావు ఆధ్వ ర్యంలో పేరుకుపోయిన చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా డిసి చైర్మన్ సాన శ్రీనివాస్ ప్రసాదరావు మాట్లాడుతూ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆదేశాల మేరకు నీటి సంఘం అధ్యక్షుడిగా పనిచేస్తున్నానని, ఆయనఆదేశాలు అనుసరించి ప్రతి రైతుకు ప్రతి ఎకరానికి నీరు అందించాలి అనే ఉద్దేశంతో ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మమ్మల్ని ఆదేశించడం జరిగిందని, రైతు బాగుంటేనే సమాజం బాగుంటుందనే ఉద్దేశంతో రైతు ముద్దు బిడ్డగా ఎమ్మెల్యే ఆదేశించడం, దానికి అనుగుణంగా నీటి సంఘం అధ్యక్షుడిగా



నేను, నా కింద పన్నెండుమంది టిసీలు ఉన్నారని, అంతా కలిసి ప్రతి ఎకరానికి కూడా ఈ రబీ సీజన్లో ఎండిపోకుండా నీరు అందించి మంచి పుష్కలమైన పంటలు పండించాలనే ఉద్దేశంతో పనిచేయడం జరుగుతుందని, దానిలో భాగంగా ఈ చెత్త తొలగింపు పూర్తి చేసి రైతులందరికీ నీరు అందే విధంగా మేము అందరం కలిసికట్టుగా పనిచేస్తామని ఆయన అన్నారు, ఈ కార్యక్రమంలో కైకవోలు గ్రామ శాఖ అధ్యక్షులు నూని దొరబాబు, పాఠం శెట్టి లక్ష్మణ్, గోలి సుబ్బారాయుడు, రావపాటి మురళీకృష్ణ, రాయుడు గోవిందరాజులు, చింతాకుల సత్యనారాయణ, పుట్టాపాపారావు, మరియు రైతులు పాల్గొన్నారు.

## సూర్యదేవుని కళ్యాణమహోత్సవానికి విరాళం



**పెదపూడి జనవరి 10సూర్య న్యూస్:** కాకినాడ జిల్లా అనపర్తి నియోజకవర్గం పెదపూడి మండలం గొల్లల మామి డాడలో సూర్య దేవుని కళ్యాణా మహోత్సవానికిమొదటిగా 18 వేల రూపాయలు చందాని ఇచ్చారు. మాఘమాసం భీష్మఏకాదశి రోజునజరిగే ఉషా పద్మిని ఛాయాసౌంజ్ఞసమేత సూర్యనారాయణ మూర్తి కళ్యాణా మహోత్సవానికిమొదటిగా 18 వేల రూపాయలుచందాను క్రీర్తి శేషులుమాజీ సర్పంచ్ ద్వారంపూడి అమ్మిరెడ్డి (చింతపండు) జ్ఞాపకార్థంవారి సోదరుడు ద్వారంపూడి వెంకటరెడ్డి(చింతపండు)ఉత్సవ కమిటీ సభ్యులకుఅందజేశారు.

## ముక్కోటి ఏకాదశి సందర్భంగాశ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనం

**తాళ్ళపూడి జనవరి 10 సూర్య న్యూస్ :** ముక్కోటి ఏకాదశి పర్వదిన సందర్భంగా తూర్పుగోదావరి జిల్లాలో ఉన్న తాళ్లపూడి మండలంలోని వేగేశ్వరపురం గ్రామంలో ఆర్



అండ్ బి రోడ్డు పక్కన వేంచేసి ఉన్న శ్రీ వేంకటేశ్వర దేవాలయంలో ఉత్తర ద్వారాము ద్వారా భక్తులు విచ్చేసి ముక్కోటి ఏకాదశి పర్వదినము సందర్భముగా భక్తులు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దర్శనమును వినియోగించుకున్నారు ఈ సందర్భంగా తెల్లవారి జాము నుంచి భక్తులు పాల్గొన్నారు ఈ సందర్భంగా వెంకటేశ్వర స్వామి వారి ని వివిధ రకాల పూవ్వులతో అలంకరించారు ఈ సందర్భంగా భక్తులు క్యూ లైన్లో నిలబడి సి వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

### జయహో... నల్లమిల్లి అంటున్న

# సంపర ప్రజలు

**పెదపూడి జనవరి 10 సూర్య న్యూస్:** మండల పరిధిలో ని సంపర గ్రామంలో గత 5 సంవత్సరాలుగా సంపర నుండి గొల్లల మామిడాడ వెళ్లే రోడ్డు నరకప్రాయంగా ఉండేదని




గత వైయస్సార్ పాలకులు గుప్పడి మట్టి వెయ్యలేకపో యారని ఇప్పుడు ఎన్డీఏ గవర్నమెంట్ ఏర్పడిన తర్వాత స్థానిక శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కృషితో ఈ రోడ్డు మరమ్మత్తుల కొరకు 38 లక్షలు మంజూరు చేయగా. శుక్రవారం ఈ రోడ్డు పని చక చక జరగడంతో చింతపల్లి మీదుగా సంపర కాండ్రేగుల వేలంగి మీదుగా కాకినాడ వెళ్లే వాహనదారులకు ప్రయాణం సులభతరమైంది దాంతో అక్కడి ప్రజలు జయహో రామకృష్ణారెడ్డి అంటూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు అంతేకాకుండా రోడ్డు మరమ్మత్తులకు నిధులు మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

### ప్రతి కుటుంబం సంక్షేమాభివృద్ధిని

# సాధించాలి..!

**ప్రభుత్వ పథకాలన్నీ అర్హులకే అందాలంటూ ఆదేశాలు :చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్త నాని**

**కూటమి ప్రభుత్వంపై ప్రజలు ప్రశంస జల్లులు**

**చిన్నగొట్టిగల్లు జనవరి 10 సూర్య న్యూస్** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబం ఆర్థికాభివృద్ధిని సాధించాలని చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని అన్నారు.





శుక్రవారం స్థానిక చట్టేవారిపాలెం పంచాయతీ, వంకమద్దివారిపల్లి లో మినీ గోకులానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పులివర్తి నాని మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులకు చెందినప్పుడే ప్రభుత్వ లక్ష్యం నెరవేరుతుందని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అహర్నిశలుగా కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అర్హులకు చెందాల్సిన సంక్షేమ పథకాలు పక్కదారి పడితే ఉపేక్షించే ప్రసక్తే లేదని ఆయన అధికారులను హెచ్చరించారు. సంక్షేమ పథకాలను అర్హతనే ప్రామాణికంగా తీసుకొని పార్టీలకు అతీతంగా ప్రజలందరికీ అందించాలన్నారు. పాడి పరిశ్రమలతో రైతులు సుభిక్షంగా ఆర్థిక అభివృద్ధిని సాధిస్తారని, అందుకోసం వారి పశువులకు కావలసిన మినీ గోకులాలను ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎంపీడీవో సోమశేఖర్ రెడ్డిమండల పార్టీ అధ్యక్షుడు బెల్లంకొండ మురళి మండల క్లస్టర్ ఇంచార్జి కొట్టే శివకుమార్ ఆర్ వి రమణారెడ్డి మదనమోహన్ మోహన్ రెడ్డి దేరంగుల ముత్యాలు వైస్ ఎంపీపీ సునీత దాము జనసేన పార్టీ అధ్యక్షుడు యశ్వంత్ నాగ చంగమ నాయుడు గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకటరత్నం డిష్ మనీ మాజీ సర్పంచ్ సుబ్రమణ్యం రవి రెడ్డి, అనంత చంద్రశేఖర్ మల్లికార్జున రెడ్డి నీటి తీరువా సంఘం అధ్యక్షుడు కొండారెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షుడు మురళి సురేంద్ర పట్టాభి భాస్కర్ మునేంద్ర బాలసుబ్రమణ్యం మాజీ కన్వీన రెడ్డప్ప నాయుడు ఐసిడిసి సూపర్వైజర్ సుభాషిని వెటర్నరీ డాక్టర్ స్రవంతి ఆర్టికల్స్ అధికారి శివకుమారి ఏపీవో భార్గవి మండలం మైనారిటీ నాయకుడు చోటా మస్తాన్ మరియు కూటమి ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు .

## వెబ్సైట్లో ఈ- డిస్ట్రిక్ మేనేజర్' పోస్టు కు దరఖాస్తు :జిల్లాకలెక్టర్ పి ప్రశాంతి

**రాజమహేంద్రవరం (సిటీ )జనవరి 10సూర్య న్యూస్:** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఖాళీగా ఉన్న 'ఈ- డిస్ట్రిక్ మేనేజర్' పోస్టుకు ఒప్పంద ప్రతిపాదికన పని చేసేందుకు అభ్యర్థుల నుంచి స్వీకరించిన వాటిలో దరఖాస్తులను పరిశీలించిన అనంతరం అర్హుల తాత్కాలిక జాబితా సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శుక్రవారం ఒక ప్రకటనలో తెలియచేసారు. ఆమేరకు అర్హుల తాత్కాలిక జాబితా రూపొందించి తూర్పు గోదావరి జిల్లా



అధికారిక వెబ్సైటు https:///eastgodavari.ap.gov.in లో పెట్టినట్లు తెలిపారు. ఈ అర్హుల తాత్కాలిక జాబితా పై ఏమైనా అభ్యంతరాలు, ఫిర్యాదులు ఉంటే జనవరి 10 నుంచి 16వ తేదీ సాయంత్రం 5 గంటలలోపు కలెక్టరేట్లోని పరిపాలన అధి కారి విభాగంలో తగిన ఆధారాలతో సమర్పించాలని కోరడం జరిగింది. వాటిని పరిశీలించిన తర్వాత అర్హుల తుది, అనర్హుల జాబితాలు వెబ్సైట్లో మళ్లీ పొందుపరుస్తామని కలెక్టర్ ప్రశాంతి తెలిపారు. ఈలోగా ఎటువంటి ఫిర్యాదులు రానీ ఎడల ఆ జాబితాను అర్హత కలిగిన వాటిగా పరిగణనలోనికి తీసుకొవడం జరుగుతుందని పేర్కొన్నారు.

# శ్రీశైలమహాక్షేత్రంలో ముక్కోటి ఏకాదశి మహోత్సవం

**శ్రీశైలం(దేవస్థానం) జనవరి 10 సూర్య న్యూస్ :** ముక్కోటిఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని శుక్రవారం



రోజున శ్రీస్వామి అమ్మవార్లకు ప్రత్యేక ఉత్సవం నిర్వహించ బడింది. ఈ సందర్భంగా వేకువజామున శ్రీస్వామి అమ్మవార్లకు విశేషపూజాదికాలు, రావణ వాహనసేవ నిర్వహించ బడ్డాయి. శుక్రవారం ఉదయం గం. 3.00లకు ఆలయద్వారాలను తెరచి మంగళవాయిద్యాల అనంతరం గం.3.30 ని.లకు స్వామివారికి సుప్రభాత సేవ నిర్వ హించబడింది. తరువాత శ్రీ స్వామిఅమ్మవార్లకు ప్రాతఃకాల పూజలు జరిపించి గం.4.30ఎఎలకు స్వామివారికి, తరువాత అమ్మవారికి మహామంగళ హారతులు జరిపించబడ్డాయి. మహా మంగళహారతుల తరువాత శ్రీస్వామి అమ్మవార్ల ఉత్సవమూర్తులను స్వామివారి ఆలయ ముఖమండపములో ఉత్తర ముఖంగా వేంచేబు చేయించి విశేష పూజాదికాలను జరిపించబడ్డాయి. ఈ పూజాదికాలలో ముందుగా అర్చక స్వాములు, వేదపండితులు లోకకల్యాణాన్ని కాంక్షిస్తూ ఉత్సవసంకల్పాన్ని పఠించారు. ఈ ఉత్సవ సంకల్పంలో దేశం సుభిక్షంగా ఉండాలని, సకాలంలో తగినంత వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, పాడిపంటలు సమృద్ధిగా



ఉండాలని, దేశంలో సుఖశాంతులు విలసిల్లాలని, జనులందరికీ సుఖసంతోషాలు కలగాలని, ప్రమాదాలు, అకాల మరణాలు సంభవించకుండా ఉండాలని చెప్పబడింది. అనంతరం ఉత్సవపూజాదికాలు నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడింది. మహాగణపతి పూజ తరువాత శ్రీ స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులకు విశేష పూజాదికాలు జరిపించబడ్డాయి. తరువాత ఈ ఉత్సవంలో భాగంగానే ఉత్సవమూర్తులను స్వామివారి ఆలయ ముఖమండప ఉత్తర ద్వారం నుండి వెలుపలకు తోడ్కొనివచ్చి ఆలయ ఉత్తరభాగంలోనే రావణవాహనంపై ఆశీనులను చేయించి రావణవాహనసేవ జరిపించబడింది. తరువాత రావణవాహనంపై స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను ఉత్తరద్వారమైన శివాజీగోపురం నుంచి వెలుపలకు తీసుకువచ్చి గ్రామోత్సవం జరిపించబడింది. ప్రతీ ఉత్సవంలో ఆలయ మహాద్వారమైన తూర్పుద్వారం నుంచి గ్రామోత్స వానికి తరలివెళ్ళే స్వామిఅమ్మవార్లు సంవత్సరంలో రెండు పర్యాయాలు మాత్రమే ఉత్తరద్వారమైన శివాజీగోపురం నుంచి



గ్రామోత్సవానికి తరలివెళ్ళడం విశేషం. ముక్కోటి ఏకాదశి రోజున మరియు శివముక్కోటి రోజున (వార్షిక ఆరుద్రోత్సవం రోజున) ఈ విధంగా శ్రీస్వామిఅమ్మవార్లు ఆలయ ఉత్తర ద్వారం నుంచి గ్రామోత్సవాన్ని నిర్వహించారు. గ్రామోత్సవం తరువాత కూడా భక్తులు స్వామిఅమ్మవార్ల ఉత్సవమూర్తులను దర్శించుకునేందుకు వీలుగాఉత్సవమూర్తులను ఆలయ ముఖమండపం ఉత్తరం వైపున (బలిపీఠం సమీపంలో) వేంచేబు చేయించడం జరిగింది. శ్రీ స్వామి అమ్మవార్ల గ్రామోత్సవం ప్రారంభమైన తరువాత భక్తులను దర్శనానికి, ఆర్జితసేవలకు అనుమతించడం జరిగింది. ఈ ఉత్సవంలో కార్యనిర్వహణాధికారి ఎం. శ్రీనివాసరావు దంపతులు, శ్రీస్వామివార్ల ప్రధానార్చకులు కె.శివప్రసా ద్స్వామి, స్థానాచార్యులు (ఆధ్యాపక) ఎం. పూర్ణానంద ఆరాధ్యులు, సీనియర్ వేదపండితులు గంటి రాధకృష్ణశర్మ, పర్యవేక్షకులు, సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.